ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 07, ఆగస్టు 2026 | 16 పేజీలు



16వ పేజీలో...

# వాజేడు రోడ్డు గుత్తేదారునికి తుమ్మల వార్నింగ్

వారం రోజుల్లో పనులు మొదలు కాకపోతే కాంట్రాక్టర్ తొలగించండి

-ప్రజల ఆవేదనతో వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల

భద్రాచలం, ఆగస్టు 6 (ప్రభాతవార్త):



# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే.. ప్రభుత్వ లక్ష్యం



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందిస్తాం

కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

16వ పేజీలో...

కూసుమంచి, ఆగస్టు 6 (ప్రభాతవార్త )



8వ పేజీలో...

జూలూరుపాడు అటవీ రేంజ్ రాజారావుపేట బీట్లో

పదేళ్లకు పైగా అడవిలో నిరాటంకంగా సాగిన విధ్వంసం

సాగు భూమిగా మారిన దట్టమైన అటవీ ప్రాంతం

ఆక్రమణ భూముల్లో విద్యుత్ లైన్లు, బోరు బావులు

దారుల కోసం వివాదాలు, ఘర్షణలు, పంచాయితీలు

గతంలో పనిచేసిన రేంజ్ అధికారుల తీరుపై విమర్శలు

# అడవిని అమ్ముకున్నారు

"కేసుపల్లి పెద్దల" చేతుల్లో దాదాపు 200 ఎకరాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ మనుగడను ప్రధానాంశంగా పరిగణించి పాలక ప్రభుత్వాలు అడవుల పరిరక్షణ బాధ్యతగా తీసుకుంటున్నాయి. అటవీ ప్రాంతాలను కాపాడటం కోసం తొలినుంచి పాలకులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అడవుల రక్షణతో పాటు అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించింది. కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి ఇందుకు నిబంధనలను సైతం ప్రభుత్వాలు కఠినతరం చేశాయి. దట్టమైన అడవులు, వన్యప్రాణులు, అడవి ప్రాంత సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుండగా నిబంధనలను అమలు చేస్తూ అడవులను కాపాడాల్సిన కొందరు అటవీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు విమర్శలకు దారితీస్తుంది.

# నెల్లిపాక సొసైటీలో 22 లక్షల రైతుల సొమ్ము హాం.. ఫట్..!



9వ పేజీలో...

అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు 06
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఒకప్పుడు అగ్రగామిగా నిలిచిన నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార

రైతుల సొమ్ము....రాజుల పాలు..!

కంచే చేను మేసిన వైనం

లక్షలు కొల్లగొట్టిన పాలకులు..!

ఆడిట్ లో బయట పడ్డ నిర్వాహకం

4 సంవత్సరముల పాటు జరిగిన విచారణ

ఎట్టకేలకు రికవరీకి సర్ చార్జీ నోటీసులు

# గ్రీన్ ఫీల్డ్ హైవే పై.. ఘోర రోడ్డు ప్రమాదం

ఎదురెదురుగా లారీ కారు ఢీ

ఇద్దరు వ్యక్తులు మృతి

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త
రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ ఏర్పడిన గ్రీన్ ఫీల్డ్ హైవే ఈనెల రెండో తారీఖున అధికారికంగా ప్రారంభం కాగా అదే స్థాయిలో ప్రమాదాల కు కేంద్ర బిందువుగా మారింది. గురువారం ఉదయం స్థానిక దంసలాపురం మున్నేరు ప్రాంతంలో లోని గ్రీన్ ఫీల్డ్ హైవే పై లారీ కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు



2వ పేజీలో...

# గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఘోరరోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దంసాలాపురం దగ్గర ఎగ్జిట్ ఉండగా గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కేందుకు రెండువైపులా సర్వీస్ రోడ్డు ఇంకా నిర్మాణంలోనే ఉంది. స్ట్రీకెన్ ఫీల్డ్ హైవే ఎక్కాలు అంటే ఎటు వెళ్ళాలో తెలియక ఎక్కడ దిగాలో తెలియక కొందరు వాహందారులు ఇంకా తికమక పడుతూనే ఉన్నారు . పూర్తిస్థాయిలో ఇంకా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కాకపోయినా ఎలాంటి సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకుండా అధికారులు నిరక్ష్య ధోరణితో వ్యవహరించడంతో రెండు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. చింతకాని మండలం గాంధీనగర్‌కు చెందిన పోకబత్తిని నరసింహారావు, సుజాతలు ఈ ప్రమాదంలో మరణించారు. దంసాలాపురం ఎగ్జిట్ కుడివైపు నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కిన వీరి కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టింది దీంతో లారీ కారు రెండు బోల్తా పడ్డాయి. కనీస సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకుండా హైదరాబాద్ వైపు ఎటు వెళ్లాలి రాజమండ్రి వైపు ఎటు వెళ్లాలి ఎక్కడ ఎగ్జిట్ తీసుకోవాలని సూచిక బోర్డులు కూడా అక్కడ ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రోడ్డు ప్రమాద ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.



## గురుకులంలో కలిచివేసిన ఘటన

**విద్యార్థిని ఆత్మహత్యాయత్నం**

**“మనోవేదనతో టాబ్లెట్లు మింగిన ఇంటర్ విద్యార్థిని**

**ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు**

భద్రాచలం ప్రభాతవార్త

భద్రాచలంలోని చర్ల రోడ్డులో ఉన్న గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో గురువారం చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, గురువారం ఉదయం విద్యార్థినిని చూసేందుకు ఆమె తండ్రి కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంగా తాను గురుకులంలో ఉండలేనని, ఇంటికి తీసుకెళ్లాలని విద్యార్థిని వేడుకున్నట్లు తెలిసింది. అయితే చదువు మధ్యలో ఆపకుండా కళాశాలలోనే కొనసాగాలని తండ్రి ఆమెకు నచ్చజెప్పి వెళ్లిపోయారు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థిని కొద్దిసేపటి తర్వాత టాబ్లెట్లు మింగినట్లు సమాచారం. విషయాన్ని గమనించిన కళాశాల సిబ్బంది వెంటనే ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించారు. అప్రమత్తమైన ప్రిన్సిపాల్ విద్యార్థినిని తక్షణమే భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటన సమాచారం అందుకున్న భద్రాచలం ఐటీడీఏ గురుకుల విద్యాసంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణకుమారి ఆస్పత్రికి చేరుకుని విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసినట్లు తెలిసింది. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టగా, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలోని ఓ లాడ్జి వెనుక భాగంలోని ఖాళీ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను పక్కా సమాచారంతో ఖమ్మం టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సూర్యాపేట ప్రాంతానికి చెందిన బాల బత్తుల ఉదయ్, స్థానిక రేవతీ సెంటర్ ప్రాంతానికి చెందిన రెంటాల ధనుష్, ఎండి ఆరిఫ్, పోగుల సిద్దు, ఇటికల సాయి గణేష్,గంజాయి సేవిస్తుండడంతో అదుపులోకి తీసుకుని స్థానిక టూటౌన్ కు తరలించారు. ముస్తఫా నగర్ ప్రాంతానికి చెందిన వినయ్ అలియాస్ టిక్కు. పరారీలో ఉన్నట్లు తెలిసింది. యువకులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ తరలించనున్నట్లు తెలిసింది.

# ఎమ్మెల్యే తెల్లంకు తృటిలో తప్పిన ప్రమాదం

**టోల్‌గేట్ వద్ద నిలిచిన కారును ఢీకొట్టిన లారీ..**

**స్వల్ప అస్వస్థత, క్షేమంగా బయటపడిన ఎమ్మెల్యే**

భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రయాణిస్తున్న కారు గురువారం హైదరాబాద్ సమీపంలోని పతంగి టోల్‌ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదానికి గురైంది. టోల్‌గేట్ వద్ద నిలిచి ఉన్న ఎమ్మెల్యే వాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే కారులోనే ఉన్నారు. ఒక్కసారిగా జరిగిన ఢీకొట్టడంతో ఆయన స్వల్ప అస్వస్థతకు



గురైనప్పటికీ, ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదంలో ఎమ్మెల్యే వాహనం ఒక వైపు దెబ్బతినగా, పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్షేమంగా ఉన్నారని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, నష్టం తదితర అంశాలపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# రహదారులపై బైక్ స్టంట్లు చెస్తున్న యువకులను బైండోవర్ చేసిన పోలీసులు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

రోడ్లపై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ...మమత రోడ్డు లో బహిరంగ రహదారులపై ప్రాణాపాయం కలిగించే విధంగా బైక్ స్టంట్లు చేస్తూ..., మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ఖమ్మం నగరానికి చెందిన శివ శంకర్ సింగ్ 18 సం,, అదేవిదంగా బర్తడే పేరుతో రోడ్డుపై తల్వార్ తో విన్యాసాలు చేస్తూ.. కేక్ కట్ చేసిన సన్నీ దయాల్ సింగ్ 33సం,,లపై కేసులు నమోదు చేసి, తాసిల్దార్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు ఖమ్మం ఖానాపురం హవెలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. బహిరంగ రోడ్లపై బైక్ విన్యాసాలు చేయడం చట్టరీత్యా నేరమని, విన్యాసాలు స్టంట్లు చేసే యువకుల ప్రాణాల మీదికి తేవడమే కాకుండా, రోడ్డుపై వెళ్లే పాదచారులకు, ఇతర వాహనదారులకు తీవ్ర ప్రమాదకరంగా మారుతున్నరాని అన్నారు. ప్రదానంగా తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వకూడదని, అదేవిధంగా పిల్లల రోజువారి కార్యకలాపాలను నిశితంగా గమనిస్తూ ఉండాలని, చట్టవరుద్ధమైన ప్రాణాపాయం కలిగించే ఇలాంటి పనులకు దూరం ఉండేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. అలాగే యువత ఇలాంటి సాహసాలకు పోయి ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి కి వినతి పత్రం

ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 6.

ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్ల ముఖ్యమైన సమస్యలపై ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయకత్వంలో అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మరియు ముఖ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఆఫీసు నందు పొంగులేటిని కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఖమ్మం జిల్లాలో అన్ని లీ లి లీ పాయింట్లు గోదాములలో రేషన్ షాప్ లకు వచ్చే బియ్యం తరుగుదల వచ్చి రేషన్ డీలర్లు నానా అవస్థలు పడుతున్నటువంటి సమస్యను తెలియజేసి గోదాముల దగ్గర వే బ్రిడ్జిలు నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. బియ్యం తరుగుదల భారీ నుండి రేషన్ డీలర్లు



కాపాడాలని, ఇటువంటి సమస్యలపై పై అధికారుల నుండి ఒత్తిడిలకు లోనై డీలర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గౌరవ వేతనం ఇవ్వాలని, బియ్యం పై కమిషన్ పెంచి డీలర్లు పడుతున్న ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలని జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న మంత్రి పొంగులేటికి విన్నవించారు. పై సమస్యలపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ సమస్యలు తప్పకుండా తీర్చుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అన్ని మండలాల నుండి 50 మంది రేషన్ డీలర్లు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో చైన్ స్నాచర్ అరెస్ట్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని సహకార నగర్ లో ఈనెల మూడో తేదీ ర రాత్రి పూట గోకర్ల రమాదేవి(46) బోడెపుడి స్థూపం వద్ద కిరాణం దుకాణంలో సరుకులు తీసుకుని తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా ఆ మహిళ వెనకాల నుండి ఒక వ్యక్తి నడుచుకుంటూ వచ్చి ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు నాన్తాడును బలవంతంగా లాక్కు పోయినాడు. అట్టి దొంగను ఈరోజు శ్రీశ్రీ హోటల్ వద్ద వెహికల్ చెకింగ్ లో పట్టుకొని విచారించగా చెడు వ్యసనాలకు అలవాటై చైన్ స్నాచింగ్ చేసినట్లుగా నేరాన్ని ఒప్పుకొన్నాడని ఖమ్మం టూ టౌన్ బాలకృష్ణ తెలిపారు. అట్టి నాన్తాడును అమ్ముటకు గురువారంఖమ్మంలో గాంధీ చౌక్ బంగారపు దుకాణాల వద్దకు మోటార్ సైకిల్ పై రావడంతో అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు. దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ కూడా స్వాధీన్న చేసుకొన్నారని చైన్ స్నాచింగ్ కు పాల్పడిన బంటు రాము నివాసం గోపవరం గ్రామం కొణిజర్ల మండలంగా పోలీసులు పేర్కొన్నారు.

## డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు

**గ్రామసర్పంచ్ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు**

రఘునాధపాలెం, ప్రభాతవార్త ఆగస్టు 6

మండల కేంద్రంలోని చిమ్మపూడి గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు గ్రామ సర్పంచ్ నర్సి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,పార్వతి,అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు ,బాలింతలు, పిల్లతల్లులు పాల్గొన్నారు

## బొమ్మ సత్యప్రసాద్ భౌతిక కాయానికి ప్రముఖుల నివాళి

ఖమ్మం ఆగస్టు 6 ప్రభాత వార్త:

బొమ్మ విద్య సంస్థల వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ మృతి చెందారు. కాన్సర్ తో అకాల మరణం చెందడం ప ట్ల ఖమ్మంలో విషాద ఛాయ లు అల్ముకున్నాయి. సత్య ప్రసాద్‌కు భార్య ఇద్దరు కు మార్తెలు, తల్లి



దండ్రులు ఇద్దరు అక్క బావలు ఉన్నారు. స్వగృహం ముస్తఫా నగర్‌లో పార్థివ దేహాన్ని సందర్శించి ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటూ... కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేస్తున్న ఖమ్మం జిల్లా పలువురు ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ , సిపిఐ పార్టీ అధ్యక్షుడు భాగం హేమంత్ రావు , సిపిఐ పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు , బిజెపి జిల్లా నాయకులు, సిపిఎం జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ మేయర్ పాపాలాల్, రెసో నన్స్ విద్య సంస్థల చైర్మన్ రాజా వాసిరెడ్డి నాగేంద్ర కుమార్, చైతన్య విద్య సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఆర్ జె సి విద్య సంస్థల చైర్మన్ జి. కృష్ణ, వర్తక సంఘం మాజీ అధ్యక్షులు మెల్లచెర్వు వెంకటేశ్వర్లు, కొప్పు నరేష్ కుమార్, కే ఎల్ సి క్లబ్ దొడ్డ రవి, కమ్మ సంఘం అధ్యక్షుడు చావా రాము, బయ్యన బాబు, కార్పొరేటర్స్, కమర్తపు మురళి, మండడపు మనోహర్, బొమ్మ విద్య సంస్థల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం , నగర ప్రముకులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నేడు అంత్యక్రియలు జరగనున్నాయని బొమ్మ కాలేజ్ వ్యవసాయ క్షేత్రం లో అంత్య క్రియలు జరుగుతాయని బొమ్మ విద్య సంస్థల చైర్మన్ తండ్రి బొమ్మ రాజేశ్వరరావుతెలిపారు.

## బొమ్మ సత్య ప్రసాద్ మూర్తి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 6.

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు, బొమ్మ విద్య సంస్థల వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోకసభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నామ, బొమ్మ రాజేశ్వరరావుకు ఫోన్ చేసి మాట్లాడి పరామర్శించారు. అలానే సత్యప్రసాద్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే మనో ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని, సత్యప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకర్షించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు..కళాకారులకు ఘన స్వాగతం.

**ఏన్కూరు,ఆగస్టు 06, ప్రభాతవార్త**

:మహబూబాద్..ఖమ్మం జిల్లాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు..తెలంగాణ కళాకారులు భద్రాచలం వరకు చేపట్టిన పాదయాత్ర కు మండల కేంద్రమైన ఏనుకూరులో ఉద్యమకారులు..తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నా యకులు వారికి ఘన స్వాగతం పలికారు.ప్రధాన రహదారి పక్కనే ఉన్న తెలంగాణ తల్లి విగ్రహన్నికి పూలమాల లు వేసి నివాళులర్పించారు.పాద యాత్ర చేస్తున్న ఉద్యమకారులకు..కళాకారులకు పూలమాలలు వేసి శాలువాల తో సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



జిల్లా కమిటీ సభ్యులు గిద్దగిరి సత్యనారాయ ణ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం కాలయాపన చేయకుండా నిజమైన తెలంగాణ ఉద్యమకారులను..కళాకా రు లను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రజాపాలన కార్యక్రమములో దరఖాస్తులలో పొందుపరిచినటువంటి.. హామీల మేరకు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు..250 గజాలు ఇంటి స్థలం..25 వేల రూపాయల పెన్షన్..తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాద యాత్ర కళాకారులు కాంపల్లి వంశీ,మేడ జోజి,పగిడిపోలు వెంకట రావు,కొత్త గూ డెం రాజా,రమేష్, అనుదీప్,ఆవుల గోపయ్య గౌడ్,ఉద్యమకారుల ఫోరం నాయకులు నల్లబోతుల రమేష్,మంకెన కృష్ణ,ఇన్నజ దేవదాసు,కొంటు సాంబయ్య, తాళ్లూరి వెంకటప్పయ్య,దేశిని గణేష్,సుందరం,తదితరులు పాల్గొన్నా రు

# బ్రాహ్మణపల్లి లో భూముల రీ సర్వే గ్రామసభ

**వైరా టౌన్ ఆగస్టు 6 (ప్రభాతవార్త)**

ప్రభుత్వం భూ వివాదాల శాశ్వత పరిష్కారం, భూ రికార్డుల ఆధునీకరణ లక్ష్యంగా భూముల రీ సర్వే గురువారం ఫిషరీస్ కాలనీలో బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులకు గ్రామసభ నిర్వహించారు. తాసిల్దార్ సురేష్ బాబు ఏడవ కౌన్సిలర్ పనితీ సైదులు 8వడ్ కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు, దాదాపు 80-90 సంవత్సరాలుగా రీ సర్వే జరగకపోవడంతో అనేక గ్రామాల్లో హద్దుల వివాదాలు, రికార్డు లోపాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, మ్యుటేషన్ సమస్యలు కొనసాగుతున్నాయి. వీటికి శాశ్వత పరిష్కారం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

రీ సర్వే ఎందుకు?

భూముల హద్దుల వివాదాల పరిష్కారం. పాస్‌బుక్, మ్యుటేషన్, పార్ట్‌బి/నిషేధిత జాబితా సమస్యల నివారణ. ధరణి రికార్డుల్లోని లోపాల సవరణ. భూమి విస్తీర్ణం, యాజమాన్య వివరాల ఖచ్చితీకరణ. పాత, చిరిగిన రికార్డుల స్థానంలో డిజిటల్ రికార్డుల ఏర్పాటు. రైతులకు కలిగే ప్రయోజనాలు అత్యాధునిక డి జి పి ఎస్, కోర్స్ సాంకేతికతతో ఖచ్చితమైన కొలతలు. ప్రతి భూమికి ప్రత్యేక భూ ఆధార్ (భూధార్) గుర్తింపు. డిజిటల్ భూ రికార్డులు, స్పష్టమైన హద్దులు. అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలకు అడ్డుకట్ట. బ్యాంకు రుణాలు, భూమి కొనుగోలు-అమ్మకాలు సులభతరం. ప్రభుత్వానికి కలిగే ప్రయోజనాలు భూ వివాదాలు, కోర్టు కేసులు తగ్గుతాయి. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు చేరతాయి. ప్రభుత్వ భూములు, చెరువులు, అడవుల రక్షణ. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. రైతులు తప్పనిసరిగా



చేయాల్సినవి నోటీసులో పేర్కొన్న తేదీన సంబంధిత భూమి వద్ద హాజరుకావాలి. భూమి హద్దులను సర్వే అధికారులకు చూపించి సహకరించాలి. ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్‌బుక్/పాత పాస్‌బుక్ లేదా భూమికి సంబంధించిన ఇతర పత్రాలను తీసుకురావాలి. ఉమ్మడి సాగు భూములు ఉంటే వ్యక్తిగత వాటాలుగా విభజించుకోవడం వల్ల భవిష్యత్‌లో యాజమాన్య సమస్యలు తలెత్తవు. రైతులందరూ రీ సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, తమ భూముల రికార్డులను శాశ్వతంగా సక్రమం చేసుకోవాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# 10న రాష్ట్ర వ్యాప్త జైల్ భరో విజయవంతం చేయాలి.

**ఏన్కూరు,ఆగస్టు 06, ప్రభాతవార్త**

:కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక..రైతు..ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయు..రైతు సంఘం..వ్యవసా య కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ అను కూల..మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు..రైతులు..ప్రజలంతా ఐక్యంగా పోరాటాల్లో పాల్గొనాలని కో రారు. ఏనుకూరులో ఏర్పుల రాములు అధ్యక్ష తన నిర్వహించిన సమావేశంలో మెరుగు సత్యనారాయణ మాట్లాడు తూ..బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తోందని ఆయన విమర్శించారు.( .రైతులు..ప్రజలంతా కలిసి జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 200 రోజుల పని కల్పించి రోజువారీ కూలీని రూ.700కు పెంచాలని.. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని.. రైతులకు సమగ్ర రుణమాఫీ అమలు చేయాలని ఆయన కోరారు.అదే వి ధంగా భూసేకరణ చట్టం 2013ను సమర్థవంతంగా అమలు చేయాలని.. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని..ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని..పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల ని..ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని..నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని..పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజీలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు దొంతబోయిన నాగేశ్వరరావు,భూక్య లక్ష్మానాయక్,నండూరి శ్రీనివాసరావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్,తమ్మినేని వెంకటయ్య, బుచ్చాల వెం కటేశ్వర్లు,రేగళ్ల తిరుమలరావు,సివిల్ సప్లై హమాలీ కార్మికులు సత్యనారాయణ,నరసింహారావు,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైరా ప్రాజెక్ట్ కాలం నుండి తూములు కు నీరు రాక రైతుల ఇబ్బంది

**వైరా టౌన్ ఆగస్టు 6 (ప్రభాతవార్త)**

వైరా మండల పరిధిలోని తాటిపూడి గ్రామం నుంచి గన్నవరం వరకు గత సంవత్సరం ఏప్రిల్ 25న తాటిపూడిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ పనులకు గాను 40 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులను సక్రమంగా నిర్వహించ పోవడంతో నిర్మించిన సైడ్ వాల్స్ కూడా అప్ అండ్ డౌన్ ఉండడంతో రైతుల భూములకు నీరు వెళ్లేందుకు తూముల ద్వారా వెళ్లాల్సి ఉండగా ఇప్పుడున్న గడ్డు కాలంలో నీరు వెళ్లే పరిస్థితి లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాటిపూడి నుండి సుమారు కొన్ని తూములకు నీరు అందని నెంబర్లు 11 12 13 14 నీరు ఎక్కగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించు కున్న పాపాన పోవడం లేదు అని రైతులు వాపోతున్నారు. ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితి వల్ల వైరా ప్రధాన కాలువ నుండి నీరు చాలా తక్కువగా వదలడం వలన రైతులకు కనీసం నారుమడి తడుపుకునే వీలు లేకుండా పోతుంది. ఇందుకు కారణం తూము నుండి నీరు చాలా తక్కువగా రావడం వలన చాలా ఇబ్బందికరంగా మారింది. రైతులు అనేకసార్లు ఇరిగేషన్ అధికారులకు అక్కడ వస్తున్న లస్కర్లకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోతుంది. కోట్ల కోట్లు ఖర్చుపెట్టి ఇలా రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇకనైనా సంబంధిత



అధికారులకు గాని నాయకులు గాని ఈ విషయంపై ఎలా స్పందిస్తారు అని ఆశగా ఎదురు చూస్తున్నారు రైతులు. సైడ్ వాల్స్ నిర్మించిన విషయంలో అధికారులు గానీ నాయకులు గానీ చూసి చూడనట్టు వ్యవహరించడం వల్ల రైతులకు తీరని నష్టం జరిగిందని వాపోతు న్నారు. ఇకనైనా అధికారులు పరిష్కారం చూపాలని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రజాదర్బార్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ ఆగస్టు 6:ప్రభాతవార్త**

టిపిసిసి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంజీవరెడ్డి భవన్ లో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను వెంటనే పై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ప్రజా సమస్యలు పరిష్కరించారు. ప్రతి గురువారం ఖమ్మం సంజీవరెడ్డి భవన్లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ..ఎస్కేప్ ను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి వినతి పత్రం అందజేసిన అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు.. అన్నారుగూడెం నరసింహారావుపేట గోపాల్పేట, బిల్లుపాడు గ్రామాలకు సంబంధించిన ఎస్కేప్ పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వీడీసీ చైర్మన్ మారెళ్ల మల్లికార్జున రావు, రైతులు వినతిపత్రం అందజేశారు. ఎస్కేప్ ద్వారా అన్నారుగూడెం గోపాలపేట నరసింహారావుపేట బిల్లుపాడు గ్రామాల రైతుల పంట పొలాలకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. 1982 నుండి కొనసాగుతున్న ఎస్కేప్ ను తొలగించడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని దీన్ని తిరిగి పునరుద్ధరించాలని జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎస్కేప్ ను అధికారులతో ప్రజాప్రతినిధులతో మాట్లాడి తిరిగి పునరుద్ధరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారు వెంట రైతులు యల్లంకి వెంకటయ్య, మారెళ్ళ కోటేశ్వరరావు అన్నారుగూడెం బిల్లుపాడు, గోపాల్పేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మల్లారం పంచాయతీ లో ఫాగింగ్



**తల్లాడ ఆగస్టు 6 :ప్రభాతవార్త**

మల్లారం గ్రామపంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు గురు వారం రాత్రి పంచాయతీ సిబ్బంది గ్రామంలోని పలు కాలనీలతో పాటు ప్రధాన్ రోడ్డు వెంట వాకింగ్ చేపట్టి దోమల నివారణకు కృషి చేశారు గత రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తుండటంతో ముందస్తుగా పంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ఉప సర్పంచ్ యశోద కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా సిబ్బంది చేత ఫాగింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

## మహోన్నత ఉద్యమ సిం హం కొత్తపల్లి

**కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

మహోన్నత ఉద్యమ సిం హం ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ అని బిఆర్ఎస్ మండల నాయకులు అంతోటి అచ్చయ్య, సామ మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ అన్నారు. కొత్త లింగాలలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి చెప్పి మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన కొత్తపల్లి జయశంకర్ సేవలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. నాయ కులు అజ్మీర రాజు,కాట్రాల రాంబాబు,అజ్మీర కుమార్ నాయక్,జాస్తిపల్లి సర్పంచ్ ధరావత్ నాగమణి,ఆదూరి ప్రసాద్,కన్నమాల రాంబా బు,పాలెం మధు,గడ్డం వెం కటేశ్వర్లు,చల్లా రమేష్, లింగన్న బోయిన చందు, బర్లగూడెం సర్పంచ్ మాలోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలంలో ఘనంగా"వెల్‌కమ్ డే"వేడుకలు

**భద్రాచలం,ఆగస్టు 6 (ప్రభాతవార్త):** నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భద్రాచలంలో గురువారం "వెల్‌కమ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రధానోపాధ్యాయులు జాన్సన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రార్థనా గీతం, స్వాగత నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు



నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొంటూ, పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని,విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో అంతర్గత రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, క్రమశిక్షణ, సమయపాలన, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ పాఠశాల నియమ నిబంధనలను వివరించారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సుందరయ్యనగర్‌లో విద్యుత్ స్తంభాల కొరత

### -వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**సారపాక,ఆగస్టు 6,(ప్రభాతవార్త):** సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్యనగర్‌లో విద్యుత్ స్తంభాల కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నుంచి మల్లి కృష్ణ ఇంటి వరకు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులను, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు.ఇటీవల గోదావరి నది నీటిమట్టం 56 అడుగులకు చేరి వరదలు రావడంతో సమీపంలోని జామాయిల్ తోటలు, వ్యవసాయ పొలాల నుంచి విషసర్పాలు,ఇతర కీటకాలు కాలనీలోకి వస్తున్నాయని స్థానికులు తెలిపారు. రాత్రివేళల్లో వీధి దీపాలు లేకపోవడంతో తీవ్ర చీకటి నెలకొని, రోడ్లపై సంచరించే విషసర్పాలు కనిపించక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో విద్యుత్ స్తంభాలు తక్కువగా ఉండటంతో ఒక్కో స్తంభం నుంచి సుమారు 20 విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సి వస్తోందని, దీంతో తరచూ షార్ట్‌సర్క్యూట్లు సంభవించి గృహాల్లోని విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.మరోసారి గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### -ప్రతి ఆదివాసి గూడెంలో జెండావందనం

### -కొత్తగూడెం ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపు

**బూర్గంపహాడ్,ఆగస్టు 6 (ప్రభాతవార్త):**



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9న నిర్వహించే కార్యక్రమాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఆదివాసి నాయకులు పిలుపునిచ్చారు.ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ చుంచు రామకృష్ణ డి.ఈ. ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బూర్గంపహాడ్ మండల జేఏసీ ఆదివాసి సంఘం మండల అధ్యక్షుడు తాటి సత్యనారాయణ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి ఆదివాసి గూడెంలో ఆదివాసి జెండాను ఘనంగా ఎగురవేసి, అనంతరం కొత్తగూడెం కేంద్రంలో నిర్వహించే ఆదివాసి సాంస్కృతిక ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో పాల్గొన్న ఆదివాసి పెద్దలు,ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువత ఏకగ్రీవంగా ఆగస్టు 9న ప్రతి ఆదివాసి గ్రామంలో జెండావందనం నిర్వహించి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని తీర్మానించారు.ఈ సమావేశంలో ఆదివాసి నాయకులు పోడియం నరేందర్, ముసలమడుగు సర్పంచ్ పూణెం సురేందర్, మాజీ సర్పంచ్ కుర్సం వెంకన్న, నకిరేపేట సర్పంచ్ చర్ప వెంకటేశ్వర్లు, కనితి దేవా ప్రసాద్, సోంపల్లి మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, నకిరేపేట గ్రామ పెద్దలు తాటి సారయ్య, తాటి వెంకటేశ్వర్లు, గుండి బాలరాజు, కల్లూరి చలపతిరావు, రామాపురం తాటి దానియేలు, జిన్నగట్టుకు చెందిన ఉద్యోగులు, పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**భద్రాచలం,ఆగస్టు 6 (ప్రభాతవార్త):**



తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా భద్రాచలం డివిజన్ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు.డివిజనల్ ఇంజనీర్ కే.జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ నరసింహారావు, వేణు, ఏఏఓ సత్యనారాయణ,ఏఈలు రోహిణి, జ్యోతి, రాజారావు,సబ్ ఇంజనీర్లు,యూనియన్ నాయకులు వెంకటరాజు, రామకృష్ణ,ఉదయ్‌తోపాటు వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితాంతం చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం, త్యాగం,అంకితభావం చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## దుమ్ముగూడెంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### ములకపాడు అంగన్వాడి కేంద్రంలో పలకలు పంపిణీ చేసిన స్థానిక సర్పంచ్

**దుమ్ముగూడెం,ఆగస్టు 6 (ప్రభాతవార్త):** దుమ్ముగూడెం మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు ములకపాడు గ్రామం వద్ద అంగన్వాడీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ పరిషిక తులసమ్మ విద్యార్థులకు పలకలు బలపాలను పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని సుబ్బారావుపేట అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఎపర్ట్ సీఈవో లావణ్య సర్పంచ్ లలిత పాల్గొని మాట్లాడారు పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రిపాలు అందించాలని వాటి వల్ల ఎంతో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అలాగే పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న సీతానగరం అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు ఆయాలు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రెండో విడత ఐటీఐ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**సారపాక,ఆగస్టు 6 (ప్రభాతవార్త):** ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఆర్ఐటీఐ, భద్రాచలం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లోని వివిధ ఎన్‌సీవీటీ కోర్సుల్లో రెండో విడత అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆర్ఐటీఐ, కృష్ణసాగర్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్, సిఎన్‌సి మెషినింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్ తదితర ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.అభ్యర్థులు తమ అసలు ధ్రువపత్రాల ఆధారంగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొదటి విడతలో ఇప్పటికే దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.రెండో విడత ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకు కొనసాగుతుందని, 20వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 21 నుంచి 24వ తేదీ మధ్య ప్రభుత్వ ఆర్ఐటీఐ, కృష్ణసాగర్లో హాజరై సంబంధిత ట్రేడ్లలో ప్రవేశం పొందాలని సూచించారు.అడ్మిషన్ కోసం అభ్యర్థులు ఐటీఐ రిజిస్ట్రేషన్ ఫారం, ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్లు, టీసీ, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులు, అవసరమైన ఇతర ధ్రువపత్రాలతో సంబంధిత ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఐటీఐలో హాజరు కావాలని తెలిపారు.

## తెలంగాణకు దిక్సూచి జయశంకర్

### ఆయన ఆశయ సాధనే నిజమైన నివాళి: ఐటీడీఏ పీవో

**భద్రాచలం, ఆగస్టు 6( ప్రభాతవార్త):**



తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అంకితం చేసి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు సైద్ధాంతిక బలం అందించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పీవో రాహుల్, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, 1969 నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, యువతకు స్ఫూర్తిదాతగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కీలక పాత్ర పోషించారని వివరించారు. ఆయన సేవలను గుర్తిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఆయన పేరు పెట్టడం, హనుమకొండలో పార్కు ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజం ఆయనకు ఇచ్చిన గౌరవమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ పథకాలను చేరవేసేందుకు ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని పీవో సూచించారు. గత ఏడాదికంటే ఈ ఏడాది మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, ఏసీఎంఓ రమేష్, ఏపీవో పవర్ వేణు, ఎల్‌టీఆర్‌డీటీ మనిధర్, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, జీసీడీవో అలివేలు మంగతాయారు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోపాలపురం పాఠశాలకు సీఎం రేవంత్ రెడ్డి రూ.30 లక్షలు మంజూరు

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-సొంత నిధులతో షెడ్ నిర్మించిన ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాను అభినందించిన ముఖ్యమంత్రి**

**-ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 6, ప్రభాత వార్త:** తిరుమలాయపాలెం మండలం గోపాలపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక విద్యా పర్యటనలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**ఖమ్మం, ఆగస్టు 6 (ప్రభాత వార్త):** విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్, హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ ఆవిష్కరణ కేంద్రాలైన ఉయ్‌హబ్, టిహబ్, టి వర్క్స్‌లను పారిశ్రామిక విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిపుణులు విద్యార్థులకు స్టార్టప్‌ల స్థాపన, ఇంక్యుబేషన్ ప్రక్రియ, వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచే విధానం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. టివర్క్స్ లో అత్యాధునిక ప్రోటోటైపింగ్ సదుపాయాలు, డిజైన్ మరియు తయారీ సాంకేతికతలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. కళాశాల వైస్‌ఛైర్మన్ కె.శ్రీచైతన్య మాట్లాడుతూ ఉయ్‌హబ్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాల గురించి తెలుసుకోగా, టి హబ్‌లో స్టార్టప్‌ల అభివృద్ధి, మెంటరింగ్, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి ఇంక్యుబేషన్ విధానాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన పొందారని తెలిపారు. ఈ పారిశ్రామిక విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూర్‌షిప్), పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకున్నారని, భవిష్యత్తులో హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు, స్టార్టప్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, ఇన్నోవేషన్ సెల్ ఇన్‌ఛార్జ్ పి.అశ్విని, టి.పి.ఓ. యస్. సవిత పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి

**-ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు**

**-అధ్యాపకులకు వృత్తి నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ**




**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 6, ప్రభాత వార్త:** విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని, అధ్యాపకులు మంచి శిక్షణ పొంది పాఠ్యాంశాలను విద్యార్థులకు అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు అన్నారు. అధ్యాపకులకు వృత్తి నైపుణ్యాభివృద్ధి పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల నయాబజార్ జరిగాయి. అభివృద్ధి చెందుతున్న తెలంగాణాకు భవిష్యత్ సంసిద్ధ విద్య జిల్లా స్థాయి రెండు రోజులు అధ్యాపకులకు వృత్తి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం, అర్థశాస్త్రం, చరిత్ర నూతనంగా రూపొందించిన పాఠ్యాంశాల మీద ఖమ్మం జిల్లా ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులకు నిపుణులైన అధ్యాపకులచే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 98 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియర్ విద్యాశాఖాధికారి కే.రవిబాబు మాట్లాడుతూ.. నూతనంగా రూపొందించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని విద్యార్థులకు మంచి బోధన చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలకు డిజిటల్ బోర్డులను అందించింది. వీటిని అధ్యాపకులు ఉపయోగించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని కోరినారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రతిరోజు సైన్స్ ప్రయోగాలను నిర్వహించాలని కోరారు. సైన్స్ ప్రయోగాలు చేయుటవలన విశ్లేషనాత్మక తార్కిక ఆలోచనా సామర్థం అభివృద్ధి చెందుతుంది, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పెరుగుతుందని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ యన్.ధనమ్మ, జిల్లా రిసోర్స్ పరసన్స్ రసాయన శాస్త్రం నుండి కె విజయలక్ష్మి, టి.కిరణ్, వృక్షశాస్త్రం నుండి సిహెచ్ వెంకటేశ్వర్లు, జె వెంకన్న, అర్థశాస్త్రం నుండి బి రామయ్య, కె శ్రీనివాస్, చరిత్ర నుండి జి లక్ష్మయ్య, టి శ్రీనివాస్ పాల్గొన్నారు.




# హార్వెస్ట్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారోత్సవం

**ఖమ్మం విద్యావిభాగం ఆగస్టు 6, ప్రభాత వార్త:**



హార్వెస్ట్ పాఠశాలలో జరిగిన నమూనా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థంభాద్రి హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ జి.రాఘవేంద్ర, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి పాల్గొన్నారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను సీనియర్ బాలికల ప్రతినిధిగా పి.తమన్వి, సీనియర్ బాలుర ప్రతినిధిగా అర్జున్ కాగా అదేవిధంగా జూనియర్ బాలికల ప్రతినిధిగా ఎన్.అక్షర, జూనియర్ బాలుర ప్రతినిధిగా ఐ.అల్ కుమార్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారం చేయించారు. వైఎస్. ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, సోషల్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**ఖమ్మం అర్బన్, ఆగస్టు6 (ప్రభాత వార్త):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ జూబ్లీపుర సెక్టర్‌లోని 4 అంగన్వాడి కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ జూబ్లీపుర సెక్టార్‌లోని దానవాయి గూడెం4 సెంటర్లలో గల (రామన్నపేట3 సెంటర్లు మల్లెమడుగు1)దానవాయిగూడెం పార్క్ అంగన్వాడీ కేంద్రాలాలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ సిడిపిఓ వీరబద్రమ్మ, సూపర్వైజర్ పద్మ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేయస్కరమని పుట్టిన బిడ్డకు వెంటనే పాలు ఇవ్వడం ప్రారంభించాలని బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని డబ్బా పాలకు దూరంగా ఉండటమే మేలు అని అన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు ఇవ్వాలని అలా రెండేళ్ల వరకు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు తాగితే బలంగా ఉంటారని కానీ కొంతమంది తల్లులు తల్లిపాలు ఇస్తే శరీరాకృతిలో తేడా వస్తుందని పుట్టినబిడ్డకు డబ్బా పాలే పట్టిస్తున్నారని అందువలన బిడ్డ ఎదుగుదలలో తేడా కనబడుతుందని దీనివలన అనారోగ్యానికి గురవుతారని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన పుట్టిన బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభయాన్ టీం మేడం లలిత, అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి, స్వర్ణ, పద్మ, లక్ష్మి, అనసూయ, ఉమామహేశ్వరి, పర్వీన్ బేగం, మంగమ్మ, రమాదేవి ఆయా సుందరమ్మ, నాలుగు సెంటర్ల గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.






## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలి

### ఆత్మనిర్భరత మిషన్ కింద రైతులకు సబ్సిడీ కంది విత్తనాల పంపిణీ

### జిల్లా కలెక్టర్ అంకిత్

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకుని, అధిక నీటి అవసరం ఉండే వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, అపరాలు వంటి తక్కువ కాల వ్యవధి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మనిర్భరత మిషన్ పథకం కింద రైతులకు సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ రైతులకు సబ్సిడీ కంది విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుము, శనగ వంటి పప్పుధాన్యాలతో పాటు ఇతర అపరాల పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రభుత్వం సూచిస్తున్న నీటి సంరక్షణ, నీటి ఆదా పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకుని అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు, మండల వ్యవసాయ అధికారి జి. దీపక్ ఆనంద్, గట్టుమల్ల గ్రామ సర్పంచ్ బట్టు కనకరాజు, తహసీల్దార్ శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) విజయ్ వంశీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





## ఏరియా లో జయశంకర్ జయంతి

**కొత్తగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ హాజరైనారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ... తెలంగాణ ప్రజల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారని, చిన్న వయస్సులోనే ఆయన తిరుగుబాటు భావనను ప్రదర్శించారన్నా రు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ గారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయంవని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, ప్రజాసేవ, కర్తవ్యనిర్వహణలో ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జయశంకర్ గారు భావితరాలకు స్ఫూర్తిదాయకులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం గోవిందరావు, ఐఎన్టియుసి ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటియుసి బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందెబోయిన శ్రీనివాస్ , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం



(సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) బిబత్స, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటిఎయూసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర విభాగ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**పాల్వంచ, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ వార్డులు, రక్త పరీక్షల విభాగం, ఔషధ నిల్వ గది, ఫార్మసీ తదితర విభాగాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డుల్లో పరిశుభ్రత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఔషధ నిల్వ గదిలో ఉన్న మందుల గడువు తేదీలను (ఎక్స్‌పైరీ డేట్లు) స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్, గడువు ముగిసిన లేదా గడువు సమీపిస్తున్న మందులను వెంటనే వేరు చేసి నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఔట్‌పేషెంట్ విభాగానికి చికిత్స కోసం వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యుల స్పందన, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత, మందుల నాణ్యత, రోగుల పట్ల మర్యాదపూర్వక వ్యవహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలం సీతారాంపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ దార ప్రసాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాపన కుంట చెరువు సర్వే నిర్వహించిన ఇరిగేషన్, రెవెన్యూ శాఖ

### వార్త కథనానికి స్పందించిన యంత్రాంగం

### నోటిఫైడ్ ట్యాంక్‌గా రికార్డులు

**సుజాతనగర్ ఆగస్టు 6 ప్రభాత వార్త.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని బాపనోళ్ల కుంట (బాపనకుంట) చెరువుపై ఆగస్టు 1న వార్తా దినపత్రికలో ప్రచురితమైన "బాపన కుంట చెరువు మాయం" అనే వార్త కథనానికి సంబంధిత అధికార యంత్రాంగం స్పందించింది. గురువారం తహసీల్దార్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా చెరువు ప్రాంతాన్ని సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన, సర్వే నిర్వహించారు.నోటిఫైడ్ ట్యాంక్‌గా రికార్డులు...ఈ సందర్భంగా సుజాతనగర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ , ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ చెరువు హద్దులను పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ రికార్డుల ప్రకారం బాపనకుంట చెరువు అధికారికంగా క్షినోటిఫైడ్ ట్యాంక్‌గా నమోదై ఉందని అధికారులు ధృవీకరించారు. చెరువు ఉనికిని, పరివాహక ప్రాంతాన్ని కాపాడేందుకు సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.అక్రమ నిర్మాణాలు, మట్టి తోలకాలపై నిషేధం... చెరువు పరిధిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా లేదా మట్టి తోలకాలు/తరలింపు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రికార్డుల ప్రకారం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ నీటి వనరును ఆక్రమించడానికి ప్రయత్నించినా, సహజ స్వరూపాన్ని దెబ్బతీసినా చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువుల సంరక్షణలో ప్రజలు కూడా సహకరించాలని, అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు యావన్మంది ప్రజలకు తెలియజేశారు.



# గర్భిణులు,బాలింతల సంక్షేమంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

మధిర ఆగస్టు 6 ప్రభాతవా

రాష్ట్రంలోని మహిళలు బాలికలు పిల్లల సంక్షేమం పైనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. తల్లిపాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో భాగంగా గర్భిణులకు సీమంత వేడుకలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుజాత మాట్లాడుతూ గర్భిణులు బాలింతల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. నేటి ఆధునిక కాలంలోనూ ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా, మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఇలాంటి





వేడుకలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. గర్భస్థ దశ నుంచే సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని, తద్వారా భావి భారత పౌరులైన చిన్నారులు ధృఢంగా ఎదుగుతారని ఆమె పేర్కొన్నారు. కమిషనర్ సామ్యూల్ పాల్ మాట్లాడుతూ, ఐసీడీఎస్ మరియు అంగన్వాడీ వ్యవస్థల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అందుతున్న సేవలు పేద ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని అభివర్ణించారు. పీడీ ఏ.ప్రమీల, సీడీపీఓ జి.కృష్ణశ్రీ ఎస్సీ డీపీఓ షకీరా తదితరుల పర్యవేక్షణలో నిర్వహించిన. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సంప్రదాయబద్ధంగా ఒడీ పోసి, అక్షితలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత కట్ట మృతి



చింతకాని ప్రభాత వార్త ఆగస్టు 6...

మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత ,ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు కట్ట వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు కట్ట వెంకటేశ్వర్లు ఆర్ఎంపి వైద్యులుగా, ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత గా పేదలకు తన వైద్య సేవలను అందిస్తూ పేదల వైద్యుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు వైద్యంతోపాటు వైద్యంతోపాటు అలాగే సామాజిక స్పృహతో ఎంఆర్పీఎస్ చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితుడై పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో మొదటి నుంచి నడుస్తూ ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల ఉద్యమానికి ఆర్థికంగా మండల కమిటీకి సహాయ సహకారాలు అందిస్తూ తన వంతు కృషి చేశారు తన వయసు రిత్యా అనారోగ్య పాలు కావడం, ఉద్యమానికి తన అకాల మరణం తీరని లోటు గా మిగిలింది కట్ట వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న మందకృష్ణ మాదిగ హుటా హుటిన హైదరాబాదు నుంచి తన ముఖ్యమైన కార్యక్రమాలను సైతం రద్దు చేసుకొని కట్టా వెంకటేశ్వర్ల అంతిమయాత్రలో పాల్గొన్నారు స్వయంగా కట్ట వెంకటేశ్వర్ల అంతిమయాత్ర ముగింపు వరకు స్వయంగా పాడే మోసి, భూస్థాపితం ముగిసే వరకు అక్కడే ఉండి తన ప్రగాఢ సానుభూతిని అభిమానాన్ని చాటుకున్నారుఅలాగే కృష్ణ మాదిగ రాకతో ప్రొద్దుటూరు చుట్టుపక్కల గ్రామల ప్రజలు సైతం పాల్గొనడంతో ప్రొద్దుటూరు గ్రామం జనసంద్రంగా మారింది ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఇంతకాలం నా సహచరుడిగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరిస్తూ వచ్చిన కట్ట వెంకటేశ్వర్లు కుటుంబానికి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఇటువంటి సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మార్పీ ఎస్ అండగా ఉంటుందన్నారు అనంతరం ఇటీవలే ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన తుడుం స్వామి చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఇద్దరు కుమారులకు మెరుగైనటువంటి విద్యను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శ్రేణులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో వార్తాపత్రిక సీనియర్ జర్నలిస్టు గార్లపాటి రమేష్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయిలో గల నాయకులు, కుటుంబ సభ్యులు, సానుభూతిపరులు శ్రేయోభిలాషులు వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నోటు పుస్తకాలని సద్వినియోగం చేసుకోవాలి

వైరా టౌన్ ఆగస్టు 6 (ప్రభాతవార్త)

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇంటర్ బోర్డు పంపిణీ చేసిన ఉచిత నోటు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని, పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి కోరారు. గురువారం కళాశాల గ్రంథ పాలకులు నక్కా ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో, ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఒక్కొక్క విద్యార్థికి 12 నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ నోటు పుస్తకాలను చక్కగా వాడుకోవాలని, లెక్చరర్ చెప్పే పాఠాలు వెంటనే నోటు పుస్తకాలలో రాసుకోవాలని, దీని వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలు కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఎప్పటికప్పుడు నోట్స్ రాసుకోవడానికి ప్రయత్నం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేత్ర సిబ్బంది, పాల్గొన్నారు.

## "సక్షం బేస్‌లైన్ సర్వే" ప్రారంభం

కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :

ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలు పై అవ గాహన పెంపొందించే లక్ష్యం తో సక్షం బేస్‌లైన్ సర్వే కా ర్యక్రమం గురువారం ప్రారంభ మైంది. ఏపీఎం ఎం.వెంకట్రామారావు మా ట్లాడుతూ స్వయం సహాయ క సంఘాల సభ్యులు, గ్రూప్ లీడర్లు, గ్రామ సమాఖ్యల సభ్యులు ఆయా అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సర్వే ద్వారా గ్రా మీణ ప్రాంత ప్రజల్లో బ్యాం కింగ్ సేవల వినియోగం, పొ దుపు అలవాట్లు, డిజిటల్ చెల్లింపుల వినియోగం, ప్ర భుత్వ సామాజిక భద్రతా పథకాలపై అవగాహన, సై బర్ భద్రత వంటి అంశాలపై ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడం జరుగుతుంద న్నారు..పండి తాపురంలో జరిగిన ఈ సమావేశంలో సీసీ సరోజిని, వివోఏ మంజుల, సిఆర్పిలు ఉష, సత్యవతి, ఆర్.బి.ఐ కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జయశంకర్ కు ఘన నివాళులు

వైరా టౌన్ ఆగస్టు 6 (ప్రభాతవార్త)

తెలంగాణ సిద్ధాంతకర్త మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి ఆచార్య జయశంకర్ జయంతి మున్సిపాలిటీలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ మురళి కృష్ణ, కమిషన్ రామచంద్ర రావు చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించి స్మరించుకున్నారు. డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జీవితం ఒక వ్యక్తి ఎంతటి మార్పుకు కారణం కావచ్చు నిరూపించే మహోన్నత ఉదాహరణని అన్నారు. తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం మార్గదర్శకత్వం త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ గౌరవాన్ని, స్వాభిమానాన్ని పరిరక్షించుకోవడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని డాక్టర్ కాపర్ చంద్రకళ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధీర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల నివారణకు గడ్డి మందు స్ప్రే

కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



ముచ్చర్ల గ్రామం లో రహదారులకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కల నివారణకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం గడ్డి మందును స్ప్రే చేశారు. మురుగు కాలవలలో మట్టి ని తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, ఉప సర్పంచ్ ఆర్.ఉమ, గ్రా మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రో.జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి



మధిర ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త దివంగత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు నేటి తరానికి భావితరాలకు స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బి ఐ పాల్ అన్నారు. జయశంకర్ జయంతి ని పురస్కరించుకొని గురువారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన విశిష్ట కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి యువతకు, భావితరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ కుమార్ , మున్సిపల్ సిబ్బంది ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు పార్టీ కార్యాలయాల్లో వేడుకలు ..ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీ కార్యాలయాలు విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను నాయకులు నిర్వహించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఉద్యమ పోరుకు ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.

## గ్యాస్ వినియోగదారులకు కేవైసీ తప్పనిసరి

### ఈనెల 15 వరకే గడువు

మధిర ఆగస్టు 6 ప్రభాతవార్త



గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ నెల 15 లోపు కేవైసీ చేయించుకోవాలని మధిర శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ దోసపాటి కళ్యాణి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 15 లోపు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని లేనిపక్షంలో గ్యాస్ సిలిండర్ తోపాటు సబ్సిడీ వర్తించదని ఆమెతెలిపారు. అంతేకాకుండా. గత రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం కేవైసీ చేయించాలని చెప్తున్నప్పటికీ వినియోగదారులు జాప్యం చేస్తున్నారన్నారనీ ,ఎట్టి పరిస్థితుల్లోనూ గడువులోపు కేవైసీ చేయించుకోవాలని, మీ సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ వద్ద గాని, గ్యాస్ డెలివరీ బోయ్ వద్ద గాని కేవైసీ చేయించుకోవచ్చు అన్నారు. ఉజ్వల కనెక్షన్ దారులు కేవైసీ చేయించుకోని ఎడల రూ 350 రూపాయలు సబ్సిడీ నిలిపివేయబడుతుందని, ఈనెల 16 నుండి కేవైసీ చేయించుకొని గ్యాస్ వినియోగదారులు కమర్షియల్ ధర లోకి వెళ్ళటం జరుగుతుందని దీని మూలంగా రూ2500 ల నుండి రూ3000 వరకు గ్యాస్ కొనుగోలు చేయవలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికే అధికారులు, డీలర్లు, సోషల్ మీడియా కరపత్రాల ద్వారా కూడా విశేష ప్రచారం నిర్వహించినప్పటికీ జిల్లాలో ఎక్కువ సంఖ్యలో వినియోగదారులు కేవైసీ చేయించుకోలేదని దీని మూలంగా వినియోగదారులతో పాటు డీలర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని తెలిపారు.

# అడవిని అమ్ముకున్నారు







**"కేసుపల్లి పెద్దల" చేతుల్లో దాదాపు 200 ఎకరాలు**

**జూలూరుపాడు అటవీ రేంజ్ రాజారావుపేట బీట్లో**

**పదేళ్లకు పైగా అడవిలో నిరాటంకంగా సాగిన విధ్వంసం**

**సాగు భూమిగా మారిన దట్టమైన అటవీ ప్రాంతం**

**ఆక్రమణ భూముల్లో విద్యుత్ లైన్లు, బోరు బావులు**

**దారుల కోసం వివాదాలు, ఘర్షణలు, పంచాయితీలు**

**గతంలో పనిచేసిన రేంజ్ అధికారుల తీరుపై విమర్శలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 6**

పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ మనుగడను ప్రధానాంశంగా పరిగణించి పాలక ప్రభుత్వాలు అడవుల పరిరక్షణ బాధ్యతగా తీసుకుంటున్నాయి. అటవీ ప్రాంతాలను కాపాడటం కోసం తొలినుంచి పాలకులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అడవుల రక్షణతో పాటు అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించింది. కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి ఇందుకు నిబంధనలను సైతం ప్రభుత్వాలు కఠినతరం చేశాయి. దట్టమైన అడవులు, వన్యప్రాణులు, అడవి ప్రాంత సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుండగా నిబంధనలను అమలు చేస్తూ అడవులను కాపాడాల్సిన కొందరు అటవీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు విమర్శలకు దారితీస్తుంది. ఇదంతా జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని రాజారావుపేట సెక్షన్ రాజారావుపేట బీట్ అటవీ ప్రాంతంలో పదేళ్ల కాలానికి పైగా సాగిన విధ్వంసం. అప్పట్లో పనిచేసిన కొందరు రేంజ్ అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతంలో రాజారావుపేట బీట్ అడవులు ఉన్నాయి. ఈ ప్రాంతం అంతా దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండేది. కానీ అడవికి సరిహద్దు గ్రామమైన ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం "కేసుపల్లి" గ్రామానికి చెందిన కొందరు గిరిజనేతరులు, బడాబాబులు, రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్న పెద్దల కన్ను ఈ ప్రాంతంపై పడింది. దట్టమైన అటవీ ప్రాంతంలో ఎత్తైన పాలకాయ గుట్ట, లొద్దికుంట, పెద్దగుట్టల సమూహం వరకు ఉన్న విలువైన అటవీ ప్రాంతాన్ని ఒక్కొక్కరుగా అంతా కలిసి ఆక్రమించేశారు. అడవిలో తరాల నుంచి ఉన్న నారఏపి, వెదురు, మారుజాతి వృక్ష సంపదను కొల్లగొట్టారు. రాళ్లు రప్పలుగా ఉన్న ప్రాంతాన్ని ట్రాక్టర్లు, డోజర్లతో చదును చేసి మైదానంగా మార్చారు. అటవీ ప్రాంతంలో సహజంగా ఉన్న నీటి జాలుల ఆనవాళ్లను సైతం లేకుండా చేశారు. చివరకు ఈ ప్రాంతంలో బడా బాబుల ఆధిపత్యం పెరిగి అటవీ భూమి ఆక్రమణ పర్వం కొనసాగుతోంది. దట్టమైన అటవీ ప్రాంతంతో పాటు ఏజెన్సీ ప్రాంతం కూడా కావడంతో ఈ ప్రాంతంలో చట్టపరంగా కఠినమైన నిబంధనలు అమలులో ఉన్నాయి. కానీ ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తే చట్ట నిబంధనలు కొందరు అధికారుల తీరు కారణంగానే అపహాస్యమయ్యాయి. భూమిలేని నిరుపేదలు, గిరిజన పేద కుటుంబాలు జీవనాధారం కోసం పోడు భూమి సాగు చేసుకున్నాయి అంటే మానవీయ కోణంలో ఆలోచించదగిన విషయం. కానీ ఈ అటవీ ప్రాంతంలో గిరిజనుల కన్నా గిరిజనేతరుల చేతిలోనే ఎక్కువ విస్తీర్ణంలో భూమి ఉందనే విషయాలు వెలుగు చూస్తున్నాయి. కొందరు గిరిజనులకు మాత్రమే పట్టాలు ఉండటం, వీరికి బోరు భావుల తవ్వకానికి విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి. దీన్ని ఆసరా చేసుకుని అక్రమార్కులు వందల ఎకరాల అటవీ భూమిని ఆక్రమించి, ఆ భూముల్లో అక్రమంగా బోరుబావులు తవ్వకం, విద్యుత్తు లైన్ల ఏర్పాటు చేయడం జరిగింది. అడవుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణల పర్వం కొనసాగుతున్నా అటవీశాఖతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కొందరు పెద్దోళ్లకు సహాయ సహకారాలు పుష్కలంగా అందించారనే వాదనలు వినిపిస్తున్నాయి. దాదాపు 200 ఎకరాలకు పైగా దట్టమైన అటవీ ప్రాంతం ఆక్రమణకు గురై, సాగు భూమిగా మారినా నేటి వరకు అటవీశాఖ తనకేమీ తెలియనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. ఈ ప్రాంతం ఆక్రమణదారులు అంతా కేసుపల్లి ఒకే గ్రామానికి చెందిన వారు కావడం కూడా విశేషంగా చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో ఆ ప్రాంతంలో రైతుల మధ్య పొలాల్లో దారుల కోసం వివాదాలు, ఘర్షణలు, పంచాయితీలు జరుగుతుండడం చర్చనీయాంశంగా మారింది. అడవులను నరికి అటవీ ప్రాంతాన్ని ఆక్రమించుకొని భూములను సాగులోకి తీసుకురావడం విద్యుత్ లైన్లు, బోరుభావులు తవ్వకాలు వంటివి ఒక భాగమైతే ఆ పొలాల్లో రోడ్ల నిర్మాణాలకు కూడా వీరే నిర్ణయాత్మకంగా మారుతున్నారు. ఈ దారుల వివాదాల విషయంతో రెండు మండలాల సరిహద్దులోని రాజారావుపేట బీట్ అటవీ ప్రాంతంలో ఆక్రమణల పర్వం వెలుగులోకి వచ్చి బాహ్య ప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. అంతేకాక దట్టమైన అటవీ ప్రాంతంలో ఒకప్పుడు పుష్కలంగా ఉన్న వన్యప్రాణుల సంతతి కూడా ఈ ఆక్రమణలు, విధ్వంసం, నిరంతర వేట కారణంగానే కనుమరుగైపోయిందనే ఆరోపణలు కూడా చర్చనీయాంశంగా మారాయి. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేపడితే అడవుల్లో ఆక్రమణల పర్వం వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

**రాజారావుపేట అటవీ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం.... ఇంచార్జి రేంజ్ ఆఫీసర్ తేజస్వి**

రాజారావుపేట బీట్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న భూ ఆక్రమణలు, దారుల విషయంలో వివాదాలు, ఘర్షణలపై ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ తేజస్వినిని వివరణ కోరగా త్వరలోనే ఆ ప్రాంతాన్ని సందర్శించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఒడిశా నుంచి తెలంగాణకు నైనీ బొగ్గు చేరిక





**సింగరేణి చరిత్రలో చారిత్రక ఘట్టం రాష్ట్ర విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం**

**కొత్తగూడెం, ఆగష్టు 6 ప్రభాతవార్త**

సింగరేణి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు సుమారు 1,131 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) కి చేరుకుంది. ఇతర రాష్ట్రంలోని సింగరేణి గని నుంచి తెలంగాణ రాష్ట్రానికి బొగ్గు సరఫరా కావడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వీడియో సందేశం ద్వారా సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి విస్తరణకు, బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితోపాటు యావత్ క్యాబినెట్ కృషి చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ పటిష్టత, విస్తరణకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఇటీవల తాడిచెర్ల2 బ్లాక్, మణుగూరు డిప్‌సైడ్ బ్లాక్ల ను సంస్థకు సాధించామని తెలిపారు. సింగరేణి తెలంగాణకే పరిమితం కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలు, విదేశాలకు విస్తరించాలని, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలోనూ అడుగు పెట్టాలన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ మైనింగ్ సంస్థలతో పోటీపడేలా సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దుతామన్నారు. నైనీ సమీప హిందోల్ రైల్వే సైడింగ్‌లో లోడ్ చేసిన తొలి రైల్వే రేకులో 59 బాక్స్ వేగన్ల ద్వారా సుమారు 4000 టన్నుల జి10 గ్రేడ్ బొగ్గు తెలంగాణకు చేరింది. ఈ బొగ్గును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఒడిశా నుంచి తెలంగాణకు తొలి బొగ్గు రవాణా విజయవంతం కావడంలో సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సంస్థ సీఎండీ డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా మహిళా బిల్లును ఆమోదించాలి

**-ఐద్వా డిమాండ్**

**భద్రాచలం, ఆగష్టు 6(ప్రభాతవార్త):**




పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదిం చాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చంద్రరావు భవనంలో ఐద్వా భద్రాచలం పట్టణ అధ్యక్షురాలు జీవనజ్యోతి అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళా బిల్లును నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో ముడిపెట్టడం ద్వారా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలును ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లును ఆమోదించకపోతే మహిళలు తగిన విధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తారని హెచ్చరించారు. జైల్ భరో కార్యక్రమానికి పూర్తి మద్దతుకార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమానికి ఐద్వా పూర్తి మద్దతు ప్రకటిస్తోందని జిల్లా అధ్యక్షురాలు డి. సీతాలక్షి ్మ తెలిపారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయ కురాలు నాదెండ్ల లీలావతి, ఎ.సక్కుబాయి, ఎర్రంశెట్టి పూర్ణిమ, గౌతమి, సుబ్బలక్ష్మి, గడ్డం నాగలక్ష్మి, జి.రాధ, డి.నాగలక్ష్మి, డి. కనకశ్రీ పాల్గొన్నారు.

# నెల్లిపాక సొసైటీలో 22 లక్షల రైతుల సొమ్ము

# హాం.. ఫట్..!

రైతుల సొమ్ము....రాజుల పాలు..!
కంచే చేను మేసిన వైనం
లక్షలు కొల్లగొట్టిన పాలకులు..!
ఆడిట్ లో బయట పడ్డ నిర్వాహకం
4 సంవత్సరముల పాటు జరిగిన విచారణ
ఎట్టకేలకు రికవరీకి సర్ చార్జీ నోటీసులు




**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు 06**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఒకప్పుడు అగ్రగామిగా నిలిచిన నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నేడు అవినీతి మరకల ఊబిలో చిక్కుకుంది.రైతుల చెమట తో వచ్చిన సొమ్ము పాలించే రాజుల సొత్తు అయినది.కష్టం రైతులది అయితే సొమ్ము,సోకు పాలకులదయింది.2989 రైతుల షేర్ ధనం గల సంఘం ప్రతిష్ట పాలకుల చేతి వాటంతో గంగలో కలిసింది.20212022 లో జరిగిన ఆడిట్ రిపోర్ట్ లో సుమారు 20 లక్షల రూపాయలు అవకత వకలు జరిగి,జమా ఖర్చులు లేక గోల్ మాల్ అయ్యాయని గ్రహించిన అధికారులు ప్రత్యేక ఆడిట్ ను నిర్వహించి నివేదికను జిల్లా సహకార అధికారికి పంపించారు. గత నాలుగు సంవత్సరాలుగా జరిగిన విచారణ అనంతరం 22,07,441 రూపాయలు అవకతవకలు జరిగాయని,ఇది యధార్థమేనని జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ గురువారం వెల్లడించారు. 1964 సహకార చట్టం సెక్షన్ 60 ప్రకారం సంఘ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, సస్పెన్షన్ లో ఉన్న అప్పటి సీఈవో రామారావు సంయుక్తంగా 20,30,122 రూపాయలను, సస్పెన్షన్ లో ఉన్న సంఘ సీఈవో రామారావు వద్దనుండి1,77,319 రూపాయలను రికవరీ చేయాల్సిందిగా సర్ చార్జి ఉత్తర్వులు జారీ అయ్యాయి.సంఘ సీఈఓ వెంకట్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డికి, సస్పెన్షన్ సీఈవో రామారావుకు ఈ మేరకు సర్ చార్జ్ నోటీసులు అందజేశారు. దుర్వినియోగమైన నగదు 15,04,181 రూపాయలు నగదు లోటుగా, ధాన్యం రవాణా చార్జీలు 2,53,089 రూపాయలు గా,టార్పాలిన్ విక్రయాల మొత్తం 1,57,600 జమ కాకపోవటం,ఇంకా ఇతరత్రా అదనపు వడ్డీల చెల్లింపు పేరిట,వోచర్లు లేకుండా చెల్లింపులు వంటి కారణాలతో సంస్థకు ఈ నష్టం వాటిల్లినట్లు దీనికి బాధ్యులుగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి,సస్పెన్షన్ సీఈవో రామారావు లుగా రికవరీ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఉలిక్కిపడ్డ రైతాంగం

నెల్లిపాక సహకార సంఘ పరిధిలో 8 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు, తమ సొమ్ము ఎవరు జేబులోకి వెళ్లిందని,2021 2022 సంవత్సరం ఆడిట్ లోనే 22 లక్షల అవకతవకులు జరిగి రైతుల సొమ్ము దుర్వినియోగం అయిందంటే ఈనాటి వరకు ఐదు సంవత్సరముల కాలంలో ఇంకా ఎంత అవినీతి జరిగిందో అని అభిప్రాయపడుతున్నారు. ఉన్నతాధికారులు ఈ సంఘటనపై దృష్టి సారించి 2022 నుండి 2026 వరకు రీ ఆడిటింగ్ చేసి నిజాలు నిగ్గ తేల్చాలని వారు కోరుతున్నారు.ఇంకా కేసుల పేరు మీద 19 లక్షల రూపాయల దాకా సంఘంలోని రైతుల సొమ్ము వృధాగా ఖర్చుపెట్టినట్లు సమాచారం.ఈ నిధుల దుర్విధియోగం ఇంతటితో ఆగిందా,తదుపరి బడ్జెట్ సంవత్సరాల లో కూడా జరిగిందా, అధికారులు రైతుల సొమ్మును రికవరీ చేయగలుగుతారా అనేది వేచి చూడాలి.



## వాజేడు రోడ్డు గుత్తేదారునికి తుమ్మల వార్నింగ్

-వారం రోజుల్లో పనులు మొదలు కాకపోతే కాంట్రాక్టర్ తొలగించండి

-ప్రజల ఆవేదనతో వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల

-ఏపీ ఆర్అండ్‌బీ మంత్రికి ఫోన్.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని విజ్ఞప్తి

-112.6 కి.మీ. రహదారి అభివృద్ధికి రూ.115.28 కోట్ల ప్రణాళిక

**భద్రాచలం, ఆగస్టు 6 (ప్రభాతవార్త):**

భద్రాచలం-వాజేడు ప్రధాన రహదారి దుస్థితిపై రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా స్థానికులు రహదారి సమస్యలను మంత్రికి వివరించగా, వెంటనే స్పందించిన ఆయన ఆంధ్రప్రదేశ్ రోడ్లు-భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఫోన్‌చేసి పరిస్థితిని వివరించారు.వారం రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను మార్చి కొత్త టెండర్ల ద్వారా పనులు వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు 100 కిలోమీటర్ల ప్రయాణానికి మూడు గంటలకు పైగా సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రికి వివరించారు. రహదారి దుస్థితి కారణంగా ప్రయాణికులతో పాటు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మంత్రి తుమ్మల స్పందిస్తూ, రహదారి అభివృద్ధికి ఇప్పటికే పరిపాలనా అనుమతులు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడం సమంజసం కాదన్నారు. పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిపై ఏపీ ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.భద్రాచలం-వాజేడు రహదారిని మూడు ప్యాకేజీలుగా అభివృద్ధి చేయనున్నారు. భద్రాచలం-ఏటపాక 7.8 కి.మీ.కు రూ.3.70 కోట్లు, ఏటపాక-సుబ్బంపేట 56.8 కి.మీ.కు రూ.67.58 కోట్లు, సుబ్బంపేట-వాజేడు 48 కి.మీ.కు రూ.44 కోట్లతో పనులు చేపట్టనున్నారు. మొత్తం 112.6 కి.మీ. పొడవున రూ.115.28 కోట్ల వ్యయంతో రహదారిని ఆధునికీకరించనున్నారు.

## మంచినీటి హై లెవెల్ ట్యాంకును పరిశీలించిన చైర్పర్సన్, కమిషనర్

**సత్తుపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నీటిపారుదల శాఖ కార్యాలయం ఆవరణలో నిర్మించిన లక్ష 50వేల లీటర్ల కెపాసిటీ గల ఐ లెవెల్ ట్యాంకును మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, కమిషనర్ కే నంసింహం గురువారం పరిశీలించారు. ఈ మంచి నీటి ట్యాంకు పరిధిలోని విరాట్ నగర్, వెంగళ రావు నగర్, ద్వారకాపురి కాలనీ వాసులకు, నిత్యం తాగునీటిని అందిస్తుంది. ఈ ట్యాంకు గత మూడు ఏళ్ల నుంచి లీకవు తూన్న పట్టించుకునే నాధుడే లేకపోవడంతో ట్యాంకు కు వచ్చిన నీరు చాలా మట్టుగా కారి పోయే వృధాగా పోతుండటంతో కాలనీ వాసులు చైర్ పర్సన్, కమిషనర్, దృష్టికి తీసుకెళ్లడంతో ప్రజలు సమస్యలకు స్పందించిన వారు స్వయంగా ఈ ట్యాంకును పరిశీలి ంచారు. ట్యాంక్ నుంచి లీక్ అవుతున్న నీటిని పరిశీలించి రెండు మూడు రోజుల్లోనే ఈ లీక్ అవుతున్న ప్రదేశాన్ని రిపేరు చేసి నీటిని వృధా కాకుండా చేస్తామని చైర్పర్సన్ రెహానా కమల పాష ,కమిషనర్ కే నరసింహ ప్రజలకు హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమలపాషా, విరివాడ నాగభూషణం ఉన్నారు.

## ఆందోళనకు దిగివచ్చిన ఎంఈఓ





'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థులు, తల్లిదండ్రుల నిరసన

రేమిడిచర్ల ఉన్నత పాఠశాలలోనే స్రవంతి బోధన కొనసాగింపునకు ఆదేశం

**ఎర్రుపాలెం, ఆగస్టు 6: ప్రభాతవార్త**

'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు గురువారం రేమిడిచర్ల ఉన్నత పాఠశాల గేటుకు తాళం వేసి చేపట్టిన ఆందోళనకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఆందోళన విషయం తెలుసుకున్న ఎంఈఓ మురళీమోహన్‌రావు పాఠశాల వద్దకు చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో జరిగిన పరిణామాలపై చర్చించిన ఎంఈఓ పొరపాటు జరిగిందని అంగీకరించినట్లు ఆందోళనకారులు తెలిపారు. అనంతరం సోషల్ ఉపాధ్యాయురాలు స్రవంతిని తిరిగి రేమిడిచర్ల ఉన్నత పాఠశాలకు పిలిపించి, అక్కడే విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధన కొనసాగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.స్రవంతి రేమిడిచర్ల పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధిస్తున్నారని, ఆమెను ఇతర పాఠశాలకు కేటాయించడంతో విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఏర్పడతాయని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్‌పై అధికారులు సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించినట్లు తెలిపారు.విద్యార్థుల డిమాండ్ నెరవేరడంతో హర్షంతమ ఉపాధ్యాయురాలిని తిరిగి రేమిడిచర్ల పాఠశాలలోనే కొనసాగించేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన ఎంఈఓకు వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయుల సర్దుబాట్లలో స్పష్టతతో వ్యవహరించాలని కోరారు.

## కార్పొరేషన్ డివిజన్లలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

**పాల్వంచ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ లోని డివిజన్లలో స్ట్రీట్ లైట్లు (విద్యుత్ దీపాలు) లేకపోవడం వలన ఆయా ప్రాంతాలు అంధకారంగా తయారయ్యాయని, వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి కోరారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశం కొత్తగూడెంలో బుధవారం రాత్రి వరకు సాగింది. సమావేశంలో పాల్గొన్న విమలాదేవి మాట్లాడుతూ... వీధిదీపాలు లేకపోవడం వలన పాములు, క్రిమి కీటకాలు సంచరిస్తున్నాయని, దొంగలు పడుతున్నారని, సత్వరమే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పాత పాల్వంచ లో, డ్రైన్లలో చెత్తా, చెదారం కొట్టుకు వచ్చాయని, సరైన సిబ్బంది లేకపోవడం వలన ఇబ్బందులకు గురి అవుతున్నామని, పారిశుధ్య సిబ్బందిని పెంచి, శానిటేషన్ పనులు మెరుగు అయ్యేలా చర్యలు చేపట్టాలని విమలాదేవి కోరారు. పాత పాల్వంచ లోని 46వ డివిజన్‌లో కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్లు ఏర్పాటు చేయలేదని, దానివలన కొంత మంది కి మంచి నీటి సరఫరా అందడం లేదని, సత్వరమే స్పందించి పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని కొత్వాల విమలాదేవి కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

## ఎమ్మెల్యే కూనంనేని

**.పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 06.**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ పని చేస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామంలో గురువారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. అనంతరం హమాలీ సంఘం కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇ బయ్యారం క్రాస్‌రోడ్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి,కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎక్స్ రోడ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలు అమలు చేస్తూ సామాన్య ప్రజల సమస్యలను విస్మరిస్తోందని విమర్శించారు. రైతులు,కార్మికులు



అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యిందన్నారు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని,పెట్రోల్, డీజిల్,ఎరువులు, పురుగుమందులు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలను మంజూరు చేయాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు తో జిల్లాలోని రైతులకు సాగునీరు అందించడంతో పాటు, బీటీపీఎస్,సీతారామ ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు తగిన నష్టపరిహారం, కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఆటో యూనియన్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.పినపాక, కరకగూడెం మండలాల్లో కొనసాగుతున్న పోడు భూముల వివాదాలపై స్పందించిన కూనంనేని సాంబశివరావు,పోడు రైతుల హక్కుల కోసం సీపీఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బంధగిరినగరం పోడు భూముల నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా,మండల కార్యదర్శి తోగటి కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గద్దం మనోహర చారి, పత్తిపాటి నాగేశ్వరరావు,కారం రమేష్,మండల సహాయ కార్యదర్శులు కప్ప వెంకటేశ్వర్లు, హమాలీ సంఘం నాయకుడు కాసు జంపయ్య,సిపిఐ సీనియర్ నాయకుడు కమిశెట్టి రామారావుతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లిపాక సొసైటీ చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06:**

నెల్లిపాక సహకార పరపతి సంఘం చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ని చైర్మన్ పదవి నుంచి తొలగించాలని, కొల్లగొట్టిన రైతుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలని, ఈ విషయంపై స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ భవన్ లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 2021 2022 లో జరిగిన ఆడిట్ సందర్భంగా సంఘం లోని సుమారు 20 లక్షల రూపాయలు సంఘ చైర్మెన్,కార్యదర్శి జమా ఖర్చులు చూపలేదని,మరి ఆ రైతుల సొమ్ము ఎవరి జేబులో ఉందని,4 సంవత్సరముల సుదీర్ఘ విచారణ అనంతరం అధికారులు సర్ చార్జీ నోటీసులు జారీ చేశారని,తక్షణమే ఆ సొమ్మును అధికారులు తెలియచేసినట్టు 18 శాతం వడ్డీ తో సహా రికవరీ చేయాలన్నారు.రైతుల సొమ్ము కాజేసిన సంఘ చైర్మెన్ ను వెంటనే విధులనుండి తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఒక్క సంవత్సరం లోనే 20 లక్షల రైతుల సొమ్మును కాజేస్తే మిగిలిన ఆరు సంవత్సరాలు



ఎంత కొల్లగొట్టారో అని అనుమానం వ్యక్తం చేశారు.కొల్లగొట్టటమే కాకుండా అధికారులను విచారణ జరపకుండా అడుగడునా అడ్డుకుంటూ,అధికార పార్టీ మంత్రులతో,స్థానిక శాసనసభ్యులతో అధికారులపై విచారణ జరగకుండా ఒత్తిడి తీసుకు వచ్చారని,ఎట్టకేలకు అధికారులు ఈ సమస్యను ఛేదించి సర్ చార్జీ నోటీసులు జారీ చేశారని అన్నారు.రైతుల సొమ్మును లెక్క చూపకుండా తన స్వప్రయోజనాలకు వాడుకున్న చైర్మెన్ ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదని,నైతికంగా తానే వైదొలగాలన్నారు.2022 నుండి ఈ రోజు వరకు అధికారులు సంఘం లోని జమా ఖర్చులపై రీ ఆడిట్ నిర్వహిస్తే ఇంకా చాలా విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. సర్ చార్జీ నోటీసులు తీసుకోకుండా చైర్మెన్ స్థానిక శాసన సభ్యుల తో నోటీసులు జారీ చేసిన అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నాడని,మా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు.ఇది రైతుల సొమ్ము అని,బాధ్యాయుతమైన పదవిలో ఉండి రైతుల సొమ్ము పై రాబందు లా వాలి పైగా మేకపోతు గాంభీర్యాలకు పోవద్దని,రైతులపై చిత్తశుద్ధి ఉంటే,దమ్ము,ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేసి, వడ్డీ తో సహా రైతుల సొమ్మును సంఘంలో జమ చేసి తాను నిర్దోషినని విచారణ జరిపించుకోవాలని చైర్మెన్ కు సవాల్ విసిరారు.కార్యాలయ సిబ్బందికి ఒక న్యాయం, చైర్మెన్ కు ఒక న్యాయం ఉండదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, రికవరీ సొమ్ము జమ చేయాలని,అధికారులు దీనికి బాధ్యత వహించాలని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కందుల కృష్ణార్జునరావు,ఈదరా సత్యనారాయణ,కంచుగట్ల వీరభద్రం,వెన్న అశోక్ కుమార్,నక్కనబోయిన పాపారావు,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,మంచు రామ్మూర్తి,కంసాని సత్యనారాయణ,శివారపు డాక్టర్ బాబు,తదితర నాయకులు పాల్గొన్నారు...




## ప్రభుత్వ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06:**

ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శేషుబాబు ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలు,తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన విశిష్ట సేవలు, విద్యారంగానికి అందించిన అమూల్యమైన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిసి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతిర్యాల కాలనీ లో పాలకవర్గ సమావేశం.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06:**



చింతిర్యాల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కోర్సా అలివేలు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. పంచాయతీలో పారిశుద్ధ్య పనులు సైడ్ డ్రైన్స్ సీసీ రోడ్ లు నిర్మాణం పరిశుభ్రత గురించి,మంచినీటి సమస్య గురించి జిపిడిపి 2026 27 సంవత్సరానికి గాను పనులను చేయుటకు తీర్మానించారు.ముఖ్యంగా గేదెలను పశువులను రోడ్లపై కట్టి వేయకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ వార్డు మెంబర్లు కొండ్రు సురేష్,కొండ్రు సాయమ్మ,శెట్టి సౌభాగ్యం,సవలం నారాయణ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో 2వ విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 06**

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలో ఖాళీగా ఉన్న వివిధ ట్రేడ్ల సీట్ల భర్తీకి రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మొదటి విడతలో దరఖాస్తు చేసుకుని సీటు రాని విద్యార్థులు మళ్లీ వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవాలని, కొత్తవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్ లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అవసరమైన విద్యార్థులకు కళాశాలలోనే ఉచితంగా ఆన్‌లైన్ సేవలు అందిస్తామని చెప్పారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేద ప్రజల వేగుచుక్క అయోధ్య

**మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు 06**

:పేద ప్రజల వేగుచుక్కగా, పట్టిన పట్టు వదలని విక్రమార్కుడిగా తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన నాయకుడు బొల్లోజు అయోధ్య అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో ఏర్పాటు చేసిన 22 అడుగుల బొల్లోజు అయోధ్య స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు.

అనంతరం నిర్వహించిన అయోధ్య ప్రథమ వర్ధంతి సభలో కూనంనేని మాట్లాడుతూ... పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, అణగారిన బడుగు బలహీన వర్గాల కోసం సుమారు 45 సంవత్సరాల పాటు నిరంతరం పోరాడిన చిరస్మరణీయుడు అయోధ్య అని కొనియాడారు. ఆయన మరణించి ఏడాది గడుస్తున్నా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని, ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గంలోనూ, మణుగూరు మండలంలోనూ గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల హక్కుల కోసం అయోధ్య చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కోట్లాది రూపాయలు సంపాదించుకునే అవకాశాలు ఉన్నా, రూపాయి ఆశించకుండా నిజాయితీగా పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన ఇలాంటి నాయకులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అనంతరం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 6 నుండి 12వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆల్ ఇండియా సిపిఐ పిలుపు మేరకు ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ యాత్ర అని, హామీలు నెరవేర్చకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని





హెచ్చరించారు.ఈసందర్భంగా.రామానుజవరం నుండి మణుగూరు వరకు వేలాది బైక్‌లతో ప్రజా చైతన్య యాత్ర ర్యాలీ హోరెత్తింది. మణుగూరు అంబేద్కర్ సెంటర్లో నాయకులు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ప్రజానాట్యమండలి కళాకారుల డప్పు దరువులు, ఆటపాటల మధ్య ఈ ర్యాలీ కోలాహలంగా సాగింది.ఈ కార్యక్రమంలో సీపీఐపార్టీ తో పాటు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మేయర్ మాచ గణేష్, రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, ముచ్చ వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, వై.రాంగోపాల్, సోందే కుటుంబరావు, ఎడారి రమేష్, సర్పంచి బాడిస కల్పన, శీలం ఉషారాణి, బాడిస సతీష్, నోముల రవి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, కుర్రం రవి, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) జిల్లా అధ్యక్షులు రూపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా సహాయ కార్యదర్శి గౌస్ నాగేశ్వరరావు, కె.వి. రావు, గనిగళ్ల వీరస్వామి, ఈసంశెట్టి పూర్ణచంద్రరావు, ఎండి ఫహీం, రాహుల్ తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కెజిబివి లో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థినులకు సీజనల్ వ్యాధులకు అప్రమత్తంగా ఉండ సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత, పోషకాహార లోపం, చర్మ వ్యాధులు, దంత సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సలహాలు, మందులు అందజేశారు. విద్యార్థినులకు



వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సమతుల్య పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత నివారణ, రుతుక్రమ పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఆహారాలను భద్రపరిచే గదిని వంటశాలను టాయిలెట్స్ ని పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతు ఉపాధ్యాయులు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ సూపర్వైజర్లు గుజ్జా విజయ,ఏఎన్ఎం లు సులోచన, చంద్రకళ, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**గుండాల, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



మా పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ బీకోజీ, దార అశోకులు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఒక అమాయక ఆడపిల్ల జీవితంతో ఆడుకోవడం సబబు కాదు అని ఆరోపించారు. నిజం గా ఆయన ఎటువంటి తప్పు చేయకపోతే ఇప్పటివరకు ప్రజల ముందుకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అసలు తప్పు చేసారా లేదా అని చట్టం తన పని తాను చేసుకుంటుంది అని కానీ గుండాల మండల బిఆర్ఎస్ నాయకుల తీరు ఎలా ఉంది అంటే గుమ్మడికాయల దొంగ ఎవరూ అంటే మేమే అని మీరెందుకు ఉలికి పడుతున్నారు మీ నాయకుడ్ని మీరు సమర్ధించుకోవడంలో తప్పు లేదు కానీ మా కాంగ్రెస్ పార్టీ నాయకులను మరీ ముఖ్యంగా మా నాయకుడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. 10 సంవత్సరాల కాలంలో అధికారం లో ఉన్న ప్రస్తుతం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కనీసం మండ్నలలో ఒక సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోలేక పోయారని ఇక్కడే అర్థం అవుతుంది మీ పార్టీ చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చేసిన మంచి ఏంటో అని అన్నారు. ఈ రోజు పాయం ను విమర్శించే ప్రతీ ఒక్కరికి కూడా గతంలో పాయం గారు పెట్టిన రాజకీయ బిక్షనే ప్రస్తుతం వారు చేసే ప్రతీ ఒక్క విమర్శ కూడా ఆకాశాన్ని చూసి వారి పై ఉమ్మి వేసుకోవడమే అని వ్యాఖ్యానించారు. పాయం ఏ అభివృద్ధి చేయలేదని విమర్శించే వారు ఒక్కసారి ఇది వినండి అని ఈ మూడు సంవత్సరాలనుండి మా కాంగ్రెస్ పార్టీ తరుపున శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు 1 చీమలగూడెం పి ఆర్ రోడ్డు నుండి ఇప్పలచెలక గ్రామము వరకు ఒక కోటి రూపాయలతో బీటీ రోడ్డు, కొడవటంచ గ్రామం లో పి ఆర్ రోడ్డు నుండి నడిమిగూడెం వరకు ఒక కోటి 50 లక్షల రూపాయలు బి టి రోడ్డు నిర్మాణం , కొడవటంచ నుండి నాగారం వరకు రెండు కోట్ల రూపాయల వ్యయం తో బీటీ రోడ్డు నిర్మాణం, మండలం లో సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో చెక్ డ్యామ్ లు, మండల కేంద్రంలో పి హెచ్ సి లో దయాలసిస్ సెంటర్ ఏర్పాటు, మండల వ్యాప్తంగా పార్టీలకు, కులాలకు అతీతంగా 500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి వివరించడం జరిగింది. కావున మా నాయకులు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుపై భవిష్యత్ లో మరొక్కసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మేము తెలియజేసిన అభివృద్ధి పనులపై కావాలంటే ప్రజల మధ్య బహిరంగ చర్చకు మేము సిద్ధం అని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుర్రం పుష్పరాజ్, మండల నాయకులు వంకుడోత్ రమేష్, భూక్య శ్రీను, పాయం గణేష్, సనప రాంబాబు, జాటోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో జయశంకర్ జయంతి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

రాష్ట్ర సిద్ధాంతకర్త, విద్యావేత్త, మాజీ కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లిలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. పవన్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, విద్యా రంగానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని ఆయన చూపిన మార్గాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేసి సమాజ సేవకు అంకితమవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులకు ఆయన జీవితం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్ర గురించి వివరించారు. టేకులపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు ఆర్ నాగన్న ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## గాయపడిన చిన్నారిని పరామర్శించిన కోరం

**టేకులపల్లి, ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పోశం వీరబాబు కుమార్తె కావ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ప్రస్తుతం ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించారు. వైద్యులను అడిగి ఆమె ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చిన్నారి చికిత్స కోసం వెంటనే రూ.20,000/ ఆర్థిక సహాయాన్నిఅందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు . బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోరం సురేందర్ సహాయానికి స్పందించిన చిన్నారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలవడం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరం

**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తల్లిపాలు అమృతంతో సమానమని, పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి వెల్లడించారు. గురువారం అంగన్వాడీ కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాను నిర్వహించారు. తొలుత చిన్నారి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికా హారంను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. మాతా, శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి

**ఇల్లందు, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన పునాది వేసిన ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఇల్లందు పురపాలక సంఘంలో బుధవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఆధ్వర్యంలో, కమిషనర్ ఎస్. సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో వక్తలు ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత మేధావిగా, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు సిద్ధాంతపరమైన బలాన్ని చేకూర్చిన దార్శనికుడిగా జయశంకర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం, త్యాగం, అంకితభావం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం ఆధారంగా తెలంగాణను నిర్మించాలన్న ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు నివాళులర్పించారు.

## గ్రామాభివృద్ధికి సమగ్ర కార్యాచరణే లక్ష్యం

**ఇల్లందుఅర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పిస్తూ సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించడమే లక్ష్యమని విజయలక్ష్మి నగర్ గ్రామ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన గ్రామాభివృద్ధి ప్రణాళిక సభ నిర్వహించారు. గ్రామానికి అత్యవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటిని సమగ్ర ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ పరిధిలో సేవలందిస్తున్న వివిధ శాఖల సిబ్బంది నుంచి అభివృద్ధి ప్రతిపాదనలను స్వీకరించినట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేసి గ్రామ ప్రగతికి తోడ్పడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యక ర్తలు, గ్రామ సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తుల ఆహ్వానం

**టేకులపల్లి, ప్రభాతవార్త**

:టేకులపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి భూక్య సంతు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ (ఎంపీసీ ), 15, బైపీసీ (బైపీసీ ) 5 గ్రూపుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య, వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందించ బడు తున్నాయని వివరించారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఆలస్యం చేయకుండా అవసరమైన ధ్రువపత్రాలతో కేజీబీవీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 15 దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ కావడంతో, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7680976663 టేకులపల్లి కేజీబీవీని సంప్రదించాలని తెలిపారు.

# బూత్ స్థాయి నుండి పార్టీ పటిష్టతకు బిఆర్ఎస్ కృషి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ నాయకత్వం అడుగులు వేస్తోంది. ఓటరు జాబితా సంబంధిత కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ అధిక శాతం పనులు పూర్తి చేసిన సందర్భంగా మండలంలోని బీఆరఎస్ బూత్ లెవల్ ఏజెంట్లకు పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, యూఎస్ ప్రకాష్, మాజీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ నంక ప్రసాద్‌ల ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఈ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక బీఆరఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బీఎలఏలను అభినందించి వారి



సేవలను గుర్తించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఎలఏల పాత్ర కీలకమని నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంతో పాటు రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేలా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**జయ శంకర్ సార్‌కు నివాళి:** బిఆరఎస్ నాయకులు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి నేపథ్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆరఎస్ మహిళ నాయకురాలు, వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయజ్యోతి, కాసాని పద్మ, మాజీ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, శ్రీరామమూర్తి, సోమాని రాజా రమేష్, కిరణ్ తదితరులు జయశంకర్ సార్ సేవలను గుర్తు చేస్తూ నివాళులు అర్పించారు.






## ఎరువుల బుకింగ్ యాప్‌లతో రైతులకు ఇబ్బందులు

### జనసేన మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్

**దమ్మపేట రూరల్ ఆగస్టు 6 ప్రభాతవార్త :**



ఎరువుల బుకింగ్ యాప్ లతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనసేన మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ ప్రకటనలో పేర్కొన్నారు. ఎరువుల బుకింగ్ ప్రక్రియ రైతులను గందరగోళానికి గురి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, ఉన్నవారికి యాప్ లపై అవగాహన లేకపోవడం తో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారికి అన్ని రకాల ఎరువులు సులభంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఒకే విధమైన ఎరువుల యాప్ లతో రైతులకు అందుబాటులోకి తీసుకు వస్తున్న నేపథ్యంలో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల ద్వారా రైతులకు నేరుగా ఎరువులను పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రైతులను ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలి

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**




తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. గురువారం జరిగిన సమావేశంలో కంగాల కల్లయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు బాగా కురుస్తాయని ఆశించి సాగుకు సిద్ధపడ్డ రైతులకు ఎలినినో ప్రభావంతో తీవ్ర నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొలకెత్తిన పంటలు వాడిపోవడమే కాకుండా, భూగర్భ జలాలు అడుగంటి త్రాగునీరు, పశుగ్రాసం కొరత తీవ్రంగా మారిందన్నారు. వర్షాభావంతో నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని, తిరిగే ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం స్వల్పకాలిక పంట విత్తనాలు, ఎరువులను ఉచితంగా, సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న అశ్వారావుపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, 9వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, కౌలు రైతులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

**దమ్మపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా లిస్ట్ 2, లిస్ట్ 3 పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలను వివరంగా చర్చించి, అర్హులైన పేదలకు త్వరితగతిన న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, నిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ట్రాక్టర్ యజమానులకు పోలీస్ హెచ్చరికలు

**దమ్మపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** దమ్మపేట మండలంలోని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల కోసం ఉపయోగించే కేజ్ వీల్స్, ఫుల్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను ప్రజా రహదారులపై నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. వ్యవసాయ భూముల్లో దున్నడం, బురద ప్రాంతాల్లో పనులు నిర్వహించేందుకు ఉపయోగించే కేజ్ వీల్స్ ను రహదారులపై వినియోగించడం వల్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు ఇతర వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. ఇటువంటి వీల్స్ రోడ్ల ఉపరితలాన్ని గీసివేయడం, గుంతలు ఏర్పడడం వంటి సమస్యలకు కారణమవుతాయని తెలిపారు. ఇటీవల రహదారులపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు సంచరిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు దమ్మపేట ఎస్సై రాజేశ్ కుమార్ తెలిపారు. ప్రజల ప్రాణాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే పోలీసుల ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రహదారిపై ట్రాక్టర్ నడిపే ముందు కేజ్ లేదా ఫుల్ వీల్స్‌ను తప్పనిసరిగా తొలగించి సాధారణ రబ్బరు టైర్లను అమర్చాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ కేజ్ వీల్స్‌తో రోడ్లపై ప్రయాణించే ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైదిక సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు

### - మీడియా సమావేశంలో వివరాలు

**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ (శీగిటి) నిర్వహిస్తున్న వైదిక సిబ్బంది శిక్షణ కార్యక్రమాల సందర్భంగా గురువారం భద్రాచలం అంబాసత్రంలో అధికారులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఆలయాలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వైదిక సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా విధానాలు, ఆలయ ఆచార వ్యవహారాలు, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానం, సేవా ప్రమాణాల మెరుగుదల వంటి పలు అంశాలపై నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా వైదిక సిబ్బందిలో సేవాభావం, క్రమశిక్షణ, నిర్వహణ సామర్థ్యం మరింత పెరిగి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో, వైదిక సిబ్బంది, భవాని రామకృష్ణ గారు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ సర్ వర్ధంతి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని అశ్వారావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, విలువలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్య, క్రమశిక్షణ, ప్రజాసేవ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### -ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక పిలుపు

**దుమ్ముగూడెం, ఆగస్టు 6 (ప్రభాతవార్త):** ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఆగష్టు 9న జరుగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు గ్రామ గ్రామాన జెండాలు ఎగురవేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని దుమ్ముగూడెం మండల ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వివిధ హాస్టల్స్ సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులను విద్యను అడిగి తెలుసుకున్నారు ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ ర్యాలీ సభలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కొమురం దామోదర రావు,వ్యవస్థాపక అధ్యక్షులు కుంజా శ్రీనివాస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సోయం కామరాజు, మండల అధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్సం రవి, అమృతాపురం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# నానోతో..అధిక దిగుబడి.




**సురక్షితమైన పర్యావరణానికి అనుకూలం**

. ఏన్కూరు,ఆగస్టు 06, ప్రభాతవార్త: వ్యవసాయ రంగం..మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచ వ్యవసాయం టెక్నాలజీని అందుపుచ్చుకొని కొంత కొంతపుంతలు తొక్కుతుంది.వ్యవసాయంలో సాగు ఖర్చులను తగ్గించి..అధిక దిగుబడి సాధించేందుకు విప్లవాత్మ క మార్పులు ఏర్పడుతున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాగును చేపడి తే లాభదాయకంగా ఉండే అవకాశం కనిపిస్తుంది.సాగులో రైతుల ఖర్చు తగ్గించడానికి పంటలకు వేసే సాధారణ ఎరువుల స్థానంలో నానో యూరియా ప్లస్..నానో డీఏపీ ద్రవ రూపంలో వచ్చింది.ముఖ్యంగా రైతులు ధర తక్కువగా ఉండే నానో ఎరువులు వాడితే ఖర్చు తగ్గి..దిగుబడులు పెరుగుతాయని వ్యవసాయ శాఖ నిపుణులు పేర్కొంటు న్నారు.యూరియా.. డీఏపీతో అనేక ప్రయోజనాలు. యూరియా..డీఏపీ..పంటలకు చల్లడం ఖర్చుతో కూడుకొని ఉంటుంది.వీటిని పంటలకు చల్లడం వలన కేవలం 30 శాతం మాత్రమే పంటలకు వెళ్తుందని..అదే నానో యూరియా ప్లస్..నానో..డీఏపీ..ఉపయోగం వల్ల 80 శాతం పం టలకు అందుతుందని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు.ఆ లీటర్ సీసాలో లభించే నానో యూరియా ప్ల స్..45 కిలోల యూరియా బస్తాతో సమానం.రాయితీ పోను యూరియా బస్తా ధర.266 రూపాయలు ఉండగా.. నానో యూరియా ప్లస్ ధర.200 రూపాయలకే లభిస్తుంది. ఒక బస్తా డీఏపీ కి 500 మిల్లి లీటర్ల నానో డీఏపీతో స మానం.బస్తా డీఏపీ ధర.1350 రూపాయలు ఉండగా..నానో డీఏపీ సీసా ధర.550 రూపాయలు లభిస్తుంది.సంప్ర దాయ యూరియా..డీఏపీ వాడకం కంటే నానో యూరియా ప్లస్..డీఏపీ..ద్రావణం ఉపయోగించడం వల్ల జీవ సుర క్షిత మైన పర్యావరణానికి అనుకూలమైంది.వీటి నిల్వ..రవాణా సులభం. అవగాహన తోనే..మండల వ్యాప్తంగా రైతులు 28 వేల ఎకరాలలో వివిధ పంటలను సాగు చేస్తున్నారు.పంటలకు దాదాపు 5,987 మెట్రిక్ ట న్నుల వివిధ రకాల ఎరువుల అవసరం ఉండగా..ఎరువుల ధరలు రైతులకు భారంగా మారుతున్నా యి.ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన నానో ఏరియా ప్లస్..నానో డీఏపీ లిక్విడ్ ఎరువులు రైతులకు వరంగా కనిపి స్తున్నాయి.వా డకంపై వ్యవసాయ శాఖ అధికారులు..ఎరువుల దుకాణదారులు గ్రామ గ్రామాన అవగాహన కల్పి స్తే మేలు జరిగే అవకాశం ఉండి..రైతులకు మేలు జరుగుతుంది.రైతులకు అవగాహన కల్పిస్తున్నాము.అవుకు.నరసింహారావు.మండల వ్యవసాయ శాఖ అధికారి.సాధారణ యూరియా..డీఏపీ వాడకం కంటే..నానో యూరియా ప్లస్..డీఏపీ ద్రవ ఎరువుతో పంటలకు మేలు జరు గుతుంది.ఇప్పటికే పలువురు రైతులు నానో ఎరువులను వాడుతున్నారు.నానో ఎరువులు వాడకం వల్ల దిగుబడు లు పెరిగే అవకాశం ఉంది.సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నాము.




## పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

**కారేపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు గుంపెళ్ళ గూడెం గ్రామ సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి వీరబాబు అన్నారు. మండల పరిధిలోని గుంపల్లిగూడెం గ్రామపంచాయతీలో మూడు లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రహదారి పనులను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీ నిధుల క్రింద మంజూరైన నిధులతో సీసీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ లో అంతరహదారులకు పూర్తిస్థాయి సీసీ పనులను పూర్తి చేస్తామన్నారు. పంచాయతీలో నీటి సమస్య తలెత్తకుండా పాత పైప్ లైన్ మరమ్మత్తులు చేసి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు గుర్రం కిట్టు పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఉప సర్పంచ్ భూక్య శంకర్ ఎల్లబోయిన సంధ్యారాణి మాల్కులక్ష్మణ చారి రామకృష్ణ లక్ష్మణ్ నాయక్ శ్రీను పాపారావు చారి సాయి శ్రీను మన్సూర్ రాందాస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# భూగర్భ జలాల పెంపునకు ఫారం పాండ్స్ నిర్మాణం

**కారేపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త**



వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపుకై ఫారం పాండ్స్ నిర్మాణాలు చేపట్టాలని సూచిస్తూ రైతుల వద్ద నుండి అంగీకార పత్రాలను తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ బాలు నాయక్ రావోజి తండా పంచాయితీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ లు అన్నారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీ లో రైతుల కుటుంబాలను సందర్శిస్తూ, సర్పంచ్ పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎల్ నినో ప్రభావంతో ప్రస్తుత పరిస్థితుల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ పంట క్షేత్రాలు, బోరు బావుల వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకుని భూగర్భ జలాల పెంపునకు నడుం బిగించాలని అన్నారు.వర్షాకాలంలో వృథాగా పోయే వర్షపునీటిని నిల్వ చేసి, కరవు సమయంలో లేదా వర్షాభావ పరిస్థితుల్లో పంటలకు రక్షణగా ఉపయోగించుకోవచ్చు.అన్నారు.ఈ కుంటల ద్వారా నీరుభూమిలోకి ఇంకి, చుట్టుపక్కల ఉన్న బోరుబావులలో నీటి మట్టాలు గణనీయంగా పెరుగుతాయి. అన్నారు.: రైతులు ఈ పాండ్స్ లో చేపల పెంపకం (ఫిష్ ఫార్మింగ్) చేపట్టడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. నేల స్వభావం, భూమి విస్తీర్ణాన్ని బట్టి 8 మీ 8 మీ 1.5 మీ లేదా అంతకంటే పెద్ద పరిమాణంలో (ఉదాహరణకు 20 మీ 15 మీ 2.5 మీ) ఈ కుంటలను నిర్మిస్తారు. అన్నారుఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ



**కారేపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త**

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చిన్నారుల భవిష్యత్తుకు తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీనియర్ కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమల రావు అన్నారు సింగరేణి మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీ మేకల తండా గ్రామానికి చెందిన ఆంగోత్ రమేష్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి క్వింటా బియ్యాన్ని గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు అందజేశారు. వైరా శాసనసభ్యులురాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు గ దుబ్బ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మేకల తండా గ్రామాన్ని సందర్శించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలోతండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల పరిస్థితిని తెలుసుకుని, వారి కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బ తండా సర్పంచ్ ఆంగోత్ మత్రు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్, చెరుకూరి రామారావు, భూక్యా కబీర్ , గుగులోత్ రవీందర్ , బానోత్ హతియా , గుగులోత్ కిషన్ , భూక్యా ఉమామహేష్ , మాలోత్ దస్రు , బానోత్ శంకర్ ,భూక్యా గణేష్ , వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడెషన్ జర్నలిస్టుల మండల కమిటీ అధ్యక్షుడిగా బండి శంకర్

**ఏన్కూరు,ఆగస్టు 06, ప్రభాత వార్త :**



ఏన్కూరు మండల అక్రిడెషన్ జర్నలిస్టుల కమిటీ మండల అధ్యక్షుడిగా బండి శంకర్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.మండల కేంద్రమైన ఏన్కూరులో జరిగిన అక్రిడెషన్ జర్నలిస్టుల సమావేశంలో బండి శంకర్ ను మండల కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బండి శంకర్ మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అ న్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు జుజ్జూరి కృష్ణమూర్తి, లక్ష్మి శెట్టి నరసింహారావు,ఎస్ కె. ఇమాం,కంభంపాటి శ్రీ నివాసరావు, చింతన బోయిన నరసింహారావు,బాల బత్తుల శివకుమార్, కూరాకుల రామా రావు, కొవ్వూరి రామా రావు,ఎక్కిరాల వంశీ పాల్గొన్నారు.

### ఖమ్మం గాదెపాడు కు బస్సు అదనపు సర్వీస్ మంజూరు

కామేపల్లి.: ఖమ్మం నుండి కామేపల్లి మండలం ఊట్కూరు మీదుగా సింగరేణి మండలం గాదెపాడుకు మధ్యాహ్నం సమయంలో అదనపు బస్ సర్వీసును మంజూరు చేయించడం జరిగిందని గాదెపాడుకు చెందిన వేముల రామ్మూర్తి గురువారం తెలిపారు.ప్రతి రోజు ఖమ్మం పాత బస్టాండ్ లో 1:30 గంటలకు బయలుదేరి 2:30 గంటలకు కామేపల్లి, ఊట్కూరు ,గాదెపాడు 3:00 గంటలకు చేరుతుందని తిరిగి ఖమ్మం సాయంత్రం 4:30 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. రైతులు,వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రి ధనసరి సీతక్కను కలిసిన నవీన్.

**ఏన్కూరు,ఆగస్టు 06, ప్రభాతవార్త :**



పంచాయతీరాజ్.. గ్రామీణాభివృద్ధి..గ్రామీణ నీటి సరఫరా మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్కను హైదరాబాద్ ప్రజా భవన్ లో గురువారం రాజలింగాల గ్రామ పంచాయతీ సర్పం చ్ ధనసరి నవీన్ కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. రాజలింగాల గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంజూరు చేయాలని కోరారు.గ్రా మంలోని పలు సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.రాజలింగాల నుండి రంగాపురం గ్రామానికి బీటీ రోడ్డు తోపాటు తదితర సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని మంత్రి సీతక్కను ఆయన కోరారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కు నిధులు మంజూరు చేయాలని ఆమె ఆదేశించారు.

## అభివృద్ధి పనులకు కోటి రూపాయలు నిధులు మంజూరు

**వైరా టౌన్ ఆగస్టు 6 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, వైరా మునిసిపాలిటీ అభివృద్ధిలో భాగంగా మన 20 వ వార్డ్ లో డ్రైనేజీ ల నిర్మాణం కొరకు ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వైరా మునిసిపల్ ఛైర్పర్సన్ డాక్టర్.కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆధ్వర్యంలో, 20 వ వార్డ్ కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు పర్యవేక్షణలో 20 వ వార్డ్ బిసి కాలనీ లో ఈ రోజు డ్రైనేజీ ల కొలతల ఎస్టిమేషన్ చేయించడం జరిగింది.

# సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ:మంత్రి పొంగులేటి

**కూసుమంచి, ఆగస్టు 6 (ప్రభాతవార్త ) :**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామం చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి రేషన్ కార్డుదారులకు మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... పేదలకు భద్రత, భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ప్రతినెల 6 కేజీల సన్నబియాన్ని అందిస్తుందని




తెలిపారు. దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలా మంది వినియోగించకుండా అమ్మేయడం లేదా రీసైక్లింగ్ పేరుతో అక్రమాలకు గురికావడం వల్ల ప్రభుత్వ ధనం వృథా అయ్యేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యంగా ఉండటంతో ప్రజలు స్వయంగా వినియోగిస్తున్నారని, ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుందని, గతంలో రేషన్ బియ్యాన్ని విక్రయించేవాళ్లమని, ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులే వినియోగిస్తున్నామని, ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబా లకు ఎంతో మేలు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రేషన్ షాప్ డీలర్ వై. సైదిరెడ్డి, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి నీటి కుంట నిర్మాణానికి భూమిపూజ

**. ముగ్గులు పోసి పనులు**

**ప్రారంభించిన డీపీఓ వినోద్ కుమార్,**

**తిరుమలపాలెం, ప్రభాతం వార్త ఆగస్టు 6.**

రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా చేపట్టిన జలసిర్తి పథకం ఎర్రగడ్డ గ్రామంలో గురువారం మొట్టమొదటి నీటి కుంట (ఫార్మ్ పాండ్) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన గోవింద సురేష్ వ్యవసాయ క్షేత్రంలో శ్రీకారం చుట్టారు. జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) వినోద్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) షేక్ షీలా సాహెబ్, స్థానిక సర్పంచ్ నల్లమల్ల కీర్తి ముగ్గులు పోసి, భూమిపూజ నిర్వహించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ప్రతి వర్షపు బొట్టునూ సంరక్షించుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు.

వర్షపు నీరు వృథాగా పోకుండా ఈ కుంటల్లో



నిల్వ చేయడం వల్ల చుట్టుపక్కల బావులు, బోరుబావుల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరుగుతుంది... పొడి వాతావరణం లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఈ నీటి కుంటల్లోని నిల్వ నీరు పంటలను ఎండిపోకుండా కాపాడే అత్యవసర సంజీవనిలా పనిచేస్తుంది... నీటి లభ్యత పెరగడం వల్ల రైతులు సంప్రదాయ పంటలతో పాటు లాభదాయకమైన వాణిజ్య, ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపే అవకాశం కలుగుతుంది.. అర్హులైన రైతుల పొలాల్లో ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఈ నీటి కుంటలను నిర్మిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు...

ఎర్రగడ్డ గ్రామంలోని మిగతా రైతులు కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ తమ చేలల్లో నీటి కుంటల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో నీటి ఎద్దడి వల్ల పడ్డ ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, ఈ పథకం ద్వారా తమ పంటలకు శాశ్వత నీటి భరోసా లభిస్తుందని నమ్మకం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపి ఓ మీరా, కార్యదర్శి భూక్య సురేష్, ఏఈఓ,ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద సుధాకర్, , నాయకులు ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ గద్దల సుధాకర్ బెల్లం శ్రీధర్, నల్లమల్ల నిరన్ కుమార్, గుండేటి వెంకటేశ్వర్లు,రైతులు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాలపురం ప్రాథమిక పాఠశాలకు రూ.30 లక్షలు మంజూరు

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 6**

తిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ని పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన



సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పని చేయాలి

**కారేపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త** తెలంగాణ ఏర్పాటుకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపూడి తిరుమల రావు అన్నారు. గేట్ కారేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేశారని . ఆయన ఆశయాలు, ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యా యం, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూసం ఎల్లయ్య, కార్యదర్శి అనూష పాల్గొన్నారు.




## పలు దుకాణాలు, బేకరీలలో విస్తృతంగా తనిఖీలు

**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి నందు గురువారం ఆహార భద్రతా అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తిను బండరాలలో నాణ్యత ప్రమాణాలు పాటించటం లేదని, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని ఆహారశాఖ కమీషనర్ కు ఓ వ్యక్తి ఫోన్ కాల్ చేశారు. అంతే, స్పందించిన సంబంధిత ఉన్నతాధికారి వెంటనే తనీఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఆహార భద్రతా అధికారి ఈ.శరత్ ఆధ్వర్యంలో సిబ్బంది తనీఖీలు చేపట్టారు. గ్రామం లోని పలు బేకరీలు, దుకాణాలలో వివిధ ఆహార పదార్థాల శాంపిల్స్ ను సేకరించారు. పలు తినుబండరాలను తూకం వేసి వాటి ధరలను తెలుసుకున్నారు. తినుబండారాల ఫ్యాకెట్ల ను పరిశీలించారు. వాటి పై ముద్రలను, గడువు తేదీలను పరిశీలించారు. ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తయారు చేయటం, కాలం చెల్లిన పదార్థాలను విక్రయిస్తున్నారని పలువురు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆహర పదార్థాలు పెద్ద ఎత్తున కల్తీ జరుగుతుందని, మొక్కుబడి దాడులు కాకుండా నిరంతరం తనీఖీలు చేపట్టి ప్రజలకు నాణ్యమైన తినుబండరాలను అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## భూ రీసర్వే కు పూర్తిగా సహకరించాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కు రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. గురువారం ఆచార్లగూడెం, అనాసాగారం, కోనాయిగూడెం గ్రామాలలో భూ రీసర్వే గ్రామసభ లను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ భూ రీసర్వే తో గ్రామాలలో రైతుల మధ్య ఉన్న భూ వివాదాలు చాలా వరకు తగ్గుతాయన్నారు. ఆధునిక యంత్రాల ద్వారా సర్వే జరుగుతుందన్నారు. ప్రతీ రైతు ఈ సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వే అనంతరం రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలతో పాటు మ్యాపింగ్ ను అందిస్తామన్నారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. రైతులు సర్వే లో పాల్గొని వారి భూములను రికార్డులలో భద్రపరుచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల రెవిన్యూ ఇన్సె పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు, గ్రామ పరిపాలన అధికారి దోమల రామకృష్ణ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బలమైన భవిష్యత్తుకు..తల్లి పాలే పునాది.

**.ఏన్కూరు,ఆగస్టు 06, ప్రభాతవార్త**

:పిల్లల బలమైన భవిష్యత్తుకు..తల్లిపాలే పునాది వంటిదని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ అన్నారు. అంగన్వాడి కేంద్రాలను ఆమె సందర్శించారు. గర్భిణీలకు..బాలింతలకు..తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం అంగన్వాడి కేంద్రాల లో నిర్వహించారు తల్లి పా ల వల్ల భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని ఆమె అన్నారు.తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కర మని ఆమె అన్నారు.తల్లిపాలు శిశువు సురక్షితమైన..స్వచ్ఛమైన..పోషక విలువలు కలిగినవని..శిశువు ఆరోగ్య వంతంగా ఎదగడానికి తల్లిపాలే బలమైన పునాదిగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.తల్లులు పోషకాహారం తీసు కోవడం ద్వారానే స్వచ్ఛమైన పాలు..బిడ్డలకు అందుతాయన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందిస్తాం

### కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



కూసుమంచి, ఆగస్టు 6 (ప్రభాతవార్త )

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవం తంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ.1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారం భద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మిం చాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండ వ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు. పాలేరు ప్రాంతంలో భూ రీసర్వే చేపట్టామని, పరిశీలించి అర్హులైన వారికి పటా ్టదారు పాస్‌బుక్‌లు అందిస్తామని చెప్పారు. నకిలీ పాస్ బుక్ లను రద్దు చేసి, సర్వే ఆధారంగా ప్రతి రైతుకు న్యాయబద్ధమైన భూమికి పాస్‌బుక్ అందజ ేస్తామని స్పష్టం చేశారు. అనంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దు న్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పను లపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎస్‌వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీని వాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధి కారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రూ.3.50 కోట్ల గంజాయి కాల్చివేత..

### 696.1 కేజీల అదేశాల మేరకు దహనం

కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 6 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ సేష్టన్లలో పట్టుబడిన రూ. 3.50 కోట్ల విలువ చేసే 696.1 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అదేశాల మేరకు గురువారం కాల్చివేశారు. కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్‌లో 316.07 పేజీల గంజాయిని, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లోని 329.51 కేజీల గంజాయిని, పాల్వంచ ఎక్సైజ్‌స్టేషన్‌లో 43.62 కేజీల గంజాయిని, మణుగూర్ ఎక్సైజ్ స్టేషన్ లోని 6.9 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదం పొందిన ఏ డబ్ల్యూఎస్ కన్సెటెనింగ్ గొపాల్‌పేట్ తల్లాడ మండలంలోని గంజాయి కాల్చివేత పరిశ్రమలో కల్చివేశారు. నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలోని 32 కేసుల్లో పట్టుబడిన గంజాయిని దహనం చేయాలని ఖమ్మం డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి ఇచ్చిన అదేశాల మేరకు ఈఎస్ శ్రీనివాసరెడ్డి సీఐలు ఇతర సిబ్బంది కలిసి గంజాయిని కాల్చివేశారు.

## నవజాత శిశువుల కంటి పరీక్షలు...

### ప్రతి శిశువుకు తప్పనిసరిగా నిర్వహించాలి

### యూనివర్సల్ న్యూ బోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త:



నవజాత శిశువులలో పుట్టుకతో వచ్చే కంటి లోపాలను (నెలలోపు) ప్రారంభ దశలోనే గుర్తించి, వారికి సకాలంలో చికిత్స అందించేందుకు ప్రతి శిశువుకు జననం అనంతరం కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎన్‌బ్లెస్స్ కింద నిర్వహించిన యూనివర్సల్ న్యూ బోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ – ఆర్క్ లైట్ ఎగ్జామినేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నవజాత శిశువులలో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా భవిష్యత్తులో అంధత్వాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి శిశువుకు నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఆర్క్ లైట్ పరికరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి, అనుమానిత కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎం లకు సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఆరోగ్య సిబ్బంది నైపుణ్యాలు మరింత మెరుగుపడి చిన్నారులకు నాణ్యమైన సేవలు అందుతాయని తెలిపారు. శిక్షణలో ఆర్క్ లైట్ పరికరం వినియోగం, రెడ్ రిఫ్లెక్స్ పరీక్ష, పుట్టుకతో వచ్చే కంటి లోపాల గుర్తింపు, రిఫరల్ విధానం వంటి అంశాలపై ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్ రాందాస్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ దినేష్ ప్రోగ్రాం ఆఫీసర్, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, జిల్లాలోని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 6 ప్రభాతావార్త:

తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన ఉద్యమ మేధావి, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఇస్లావత్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసిం హారావు, కృష్ణారావు పోలీసు సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## జిల్లాలో భూ భారతి శిక్షణ కార్యక్రమం విజయవంతం



కొత్తగూడెం కలెక్టరేట్, ఆగష్టు 6 ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో భూ భారతి రిజిస్ట్రేషన్!! సక్సెషన్ మాడ్యూళ్లపై శిక్షణ కార్య క్రమం విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆకిత్ ముఖ్య అతిథిగా హాజరై, భూ భారతి చట్టం, నూతన నిబంధనలు, భూ రికార్డుల నిర్వహ ణలో పారదర్శకత, ప్రజలకు వేగవంతమైన సేవల అందింపు, ప్రతి దరఖాస్తును చట్ట బద్ధంగా పరిశీలించి బాధ్యతాయుతంగా సేవలు అందించాల్సి న అవసరంపై అధికారులకు విలువైన సూచ నలు చేశారు. అనంతరం అద నపు కలెక్టర్ డి.వేణు గోపాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనంత రామకృష్ణ, భూ భారతి రిజి స్ట్రేషన్, సక్సెషన్ మాడ్యూళ్ల అమలు విధానం, పత్రాల పరి శీలన, భూ భారతి వ్యవస్థలో అనుసరించాల్సి న విధానాలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని మండల స్థాయి జూని యర్ అసిస్టెంట్లు, డివిజన్ స్థాయి జూనియర్ అసిస్టెంట్లు, కలెక్టరేట్ జూనియర్ అసిస్టెంట్లు పాల్గొని భూ భారతి మాడ్యూళ్లపై సమగ్ర అవగాహన పొందారు. శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ ఎన్. దిలీప్ కుమార్, టి. రాజేష్ – కొత్తగూడెం డివిజన్, ఎస్. సత్యేంద్ర కుమార్ – భద్రాచలం డివిజన్లు పాల్గొన్నారు. భూ భారతి రిజిస్ట్రేషన్, సక్సెషన్ మాడ్యూళ్లను ప్రదర్శిస్తూ, వ్యవస్థలో అనుసరించాల్సి న ప్రతి దశను సవివరంగా వివరించి శిక్షణ అందించారు.

# యాదవుల ఐక్యతే సంఘ బలోపేతానికి బాట

**-అఖిల భారత యాదవ మహాసభ బూర్గంపహాడ్ మండల నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త, ఆగష్టు 6:**



యాదవుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు బూర్గంపహాడ్ మండల నూతన కమిటీలను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు ఐటీసీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పెద్ద సంఖ్యలో యాదవ సంఘ నాయకులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం మండల కమిటీతో పాటు యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల గౌరవ అధ్యక్షులుగా బొడ్డు నరసింహారావు యాదవ్, గౌరవ సలహాదారులుగా బండారి లక్ష్మణరావు యాదవ్, మండల అధ్యక్షులుగా బోళ్ల శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులుగా గళ్ళ మోహన్‌రావు యాదవ్, వీరబోయిన లింగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మోడెం రాధాకృష్ణ, కార్యదర్శులుగా బట్ట చిన్న వెంకన్న యాదవ్, వీరబోయిన సంజీవరావు యాదవ్, ప్రచార కార్యదర్శిగా ఎర్రగోళ్ల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా చేతుల వలరాజు యాదవ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మేకల నరసింహారావు యాదవ్, జక్కుల రాంబాబు యాదవ్, బండారు సోమయ్య, పాండవుల దర్గయ్య, తొట్ల ఎల్లయ్య తదితరులను ఎంపిక చేశారు. యువజన విభాగంలో అధ్యక్షులుగా చేతుల శ్రీనివాసరావు యాదవ్, ఉపాధ్యక్షులుగా బూరం మల్లేష్ యాదవ్, తాటికాయల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బాసిపోయిన గంగరాజు యాదవ్, కార్యదర్శులుగా ఉప్పరపల్లి మోహన్ యాదవ్, ఏనుగుల వంశీ యాదవ్, ప్రచార కార్యదర్శులుగా నిమ్మల హరీష్ యాదవ్, బోయిన నరేష్ యాదవ్, కోశాధికారిగా చుక్కా నరేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా బండారు సందీప్, మేకల వెంకటేష్, నూనె సతీష్, మోడెం వాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య యాదవ్ మాట్లాడుతూ, యాదవ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే సంఘానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. కుల, పార్టీ, వ్యక్తిగత భేదాభిప్రాయాలకు అతీతంగా ప్రతి యాదవ కుటుంబాన్ని సంఘంతో అనుసంధానం చేయాలని, యువత సామాజిక సేవలో ముందుండాలని సూచించారు. విద్య, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన ప్రతి యాదవ కుటుంబానికి సంఘం అండగా నిలవడం నూతన కమిటీల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి గ్రామంలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ సామాజిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే యువజన విభాగం నాయకులు యువశక్తిని సంఘ అభివృద్ధికి వినియోగిస్తూ ప్రతి గ్రామంలో యువజన కమిటీలను చైతన్యవంతం చేయాలని, విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి పుల్లారావు యాదవ్, జిల్లా కార్యదర్శి కుక్కల సాంబయ్య యాదవ్, మారబోయిన శ్రీనివాస్ యాదవ్, యువజన జిల్లా అధ్యక్షులు గొడపర్తి రాంబాబు యాదవ్, గళ్ళ నాగభూషయ్య, బూరం శ్రీనివాసరావు యాదవ్, చేతుల వీర్రాజు, పిడుగు కొండలరావు, వెంకట రామారావు, సంఘ నాయకులు, యాదవ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త, ఆగష్టు 6:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి ఎం.సుశీలమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 6వ, 7వ, 9వ తరగతులతో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరం (సీఈసీ)లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులైన విద్యార్థినులు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రత్యేక అధికారి ఎం. సుశీలమ్మను 9550930803 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం

**-సర్పంచ్ వర్షాల మంగమ్మ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త ఆగష్టు 6:**

తల్లిపాలే శిశువుకి సంపూర్ణ ఆహారం అని ఉప్పుసాక సర్పంచ్ వర్షాల మంగమ్మ అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జననం నుంచి తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని, తల్లిపాలు శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తిని అందిస్తాయని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి వాటిని తప్పనిసరిగా అందించాలని సూచించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ మహిళలకు సూచనలు అందించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధాకర్, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, గర్భిణులు, బాలింతలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెంలో జరిగే ప్రజా చైతన్య యాత్రకు తరలిరండి

**-సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు**

**దుమ్ముగూడెం, ఆగష్టు 6 (ప్రభాతవార్త):**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా సమస్యలపై పినపాక నియోజకవర్గం బయ్యారంలో గురువారం ప్రారంభమైన ప్రజాచైతన్య యాత్ర శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో ఉదయం 11 గంటలకు అడుగుపెడుతున్నదని ఈ చైతన్యయాత్రకు దుమ్ముగూడెం మండలం సిపిఐ శ్రేణులు స్థానిక ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని దుమ్ముగూడెం మండల సిపిఐ కార్యదర్శి బొల్లోజు వేణు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రధాన సమస్యగా భద్రాచలం నుంచి చర్ల వరకు నూతన రహదారి నిర్మించాలని పోడు భూములకు పట్టాలివ్వాలని ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించాలని అర్హులైన పేదలందరకు ఇందిరమ్మ ఇల్లు అందించాలని యూరియా లేకుండా రైతాంగానికి మందు కట్టలు అందించాలని అలాగే సూపర్‌ఎల్నినో వల్ల పంట వేయకుండా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఆదుకోవాలని తదితర ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర దుమ్ముగూడెం మండలంలో జరుగుతుందని ఆయన తెలిపారు ఈ ప్రజా చైతన్య యాత్రలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

## ఘనంగా జయశంకర్ జయంతి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 6 (ప్రభాతవార్త):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను యువత కొనసాగించాలని అన్నారు. కార్యదర్శి కె. కరుణకుమారి మాట్లాడుతూ జయశంకర్ సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. గ్రేడ్-2 లైబ్రేరియన్ ఎస్. లలిత కుమారి, లైబ్రేరియన్ మణి మృదుల, ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొని జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు.

## కల్లూరులో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**కల్లూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ఆయన జీవితాంతం అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధి, రాష్ట్ర ప్రగతికి కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ విద్యావేత్తగా, ఆలోచనాపరుడిగా, ఉద్యమకారుడిగా తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీ, బాధ్యతతో పనిచేయడం ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరించుకుని, ఆయన ఆశయ సాధనకు అంకితభావంతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి కౌన్సిలర్లు లక్కినేని రఘు , జిల్లెల్ల స్వాతి, బీరెల్లి మాధవరావు, దాసరి సుధారాణి, , భుక్య రాంబాయ్, బానోత్ మారోని, కళ్యాణపు నవ్య, పెద్దబోయిన లక్ష్మీ , నరసింహారావు , కిష్టంశెట్టి లక్ష్మి , మహమ్మద్ ఇస్మాయిల్, దార్ల చిన్నలక్ష్మి , యాసా నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల, పెడకంటి కృష్ణయ్య , ఖమ్మంపాటి రాధ, గుండ్ల పుల్లారావు, మున్సిపల్ అధికారులు మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**దుమ్ముగూడెం, ఆగష్టు 6 (ప్రభాతవార్త):**



ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటం చేశారని గొప్ప మేధావి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు గిర్దావర్లు కల్లూరి వెంకటేశ్వరరావు నరసింహారావు మల్లయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో:**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రుపాడు లో తల్లిపాల వారోత్సవాలు

**పెనుబల్లి, ఆగష్టు 06, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొండ్రుపాడు గ్రామ పంచాయతీ లోని సూరయ్యబంజర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఏసిడిపిఒ సునీత, పంచాయతీ ప్రెసిడెంట్ గరిమళ్ళ వెంకటేశ్వరరావు, సూపర్వైజర్ మల్లేశ్వరి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు బోయిన కోటేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ సురేష్, ఏసీడీపీఓ, అంగన్వాడీ టీచర్స్ భద్రకాళి, హేమలత, కైలాకుమారి, మనీషా, ఏఎన్ఎం కుమారి, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో రూ.300 కోట్ల అప్పు

**విదేశీ రుణం ప్రతిపాదనపై బీజేపీ అభ్యంతరం**

**కౌన్సిల్ ఆమోదం లేకుండా డీపీఆర్ పంపడం**

**ప్రజాస్వామ్య విరుద్ధం**

**తక్షణమే డీపీఆర్ రద్దు చేయాలని డిమాండ్**

కొత్తగూడెం, ఆగస్టు 6 ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల కోసం జర్మన్ బ్యాంకు నుంచి రూ.300 కోట్ల రుణం తీసుకునేందుకు డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) సిద్ధం చేసి పంపించారనే అంశంపై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదనపై కార్పొరేషన్ కౌన్సిల్‌లో చర్చ జరపకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. లక్ష్మీ దేవిపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్‌కు సంబంధించిన కీలక నిర్ణయాలను ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోకుండా తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అభివృద్ధి పేరుతో భారీ మొత్తంలో విదేశీ రుణం తీసుకునే అంశాన్ని కౌన్సిల్ ముందుకు తీసుకురాకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కార్పొరేషన్‌లో పారదర్శకత లోపించిందని, ప్రజలపై భవిష్యత్తులో అప్పుల భారం పడే అవకాశం ఉన్న నిర్ణయాలను తొందరపాటుగా తీసుకోవద్దని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు. రూ.300 కోట్ల రుణ ప్రతిపాదనకు సంబంధించిన డీపీఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ముందుగా ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించి అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, ఇండిపెండెంట్ కార్పొరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, పాల్వంచ మండలాధ్యక్షుడు రాపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

**- సంకుబాపన అనుదీప్**

**తెలంగాణకు స్వీయ రాజకీయ**

**అస్తిత్వమే శ్రీరామరక్ష**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ నాయకుడు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జరిగిన సమావేశంలో సంకుబాపన అనుదీప్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన పునాది వేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై కాల్పులు జరిపి వందలాది మంది



తెలంగాణ బిడ్డలను బలిగొన్న విషాదాన్ని గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని బలహీనపరిచిన పరిణామాల మధ్య కూడా ఆచార్య జయశంకర్ దాదాపు మూడు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమ జ్యోతిని ఆరిపోకుండా కాపాడారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను సమర్థంగా కాపాడలేకపోతోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, పదేళ్లలో సాధించిన తెలంగాణ ప్రగతి దెబ్బతింటోందని ఆరోపించారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితేనే ఆచార్య జయశంకర్ కలలు కన్న అభివృద్ధి తెలంగాణను నిర్మించగలమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొంటూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, రాష్ట్ర హక్కులను పరిరక్షించేందుకు ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సంకుబాపన అనుదీప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, చుంచుపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముత్యాల రాజేష్, సుజాతనగర్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ నాయక్, సర్పంచ్ శ్రీకాంత్ నాయక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వేణు, సీనియర్ పార్టీ నాయకుడు రంగరాజు రాజేష్, రుద్రంపూర్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, సీనియర్ నాయకుడు కన్ని, మైనార్టీ నాయకులు హుస్సేన్ అన్వర్, మునీర్, షమ్మీవుద్దీన్, అహ్మద్, సీనియర్ నాయకులు నివాళులర్పించారు.

# పాల్వంచలో మహిళ ఫిర్యాదు సంచలనం

**బొమ్మిడి రమాకాంత్‌పై చర్యలు**

**వేగవంతం చేయాలని డిమాండ్**

పాల్వంచ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త: పాల్వంచకు చెందిన వివాహిత గ్లోరీ మేద్బల్ ఫాతిమా నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు బొమ్మిడి రమాకాంత్‌పై చేసిన ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ అనంతరం కూడా నిందితుడి నుంచి బెదిరింపులు కొనసాగుతున్నాయని, తనకు మరియు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆమె మీడియా వేదికగా వెల్లడించారు. బాధితురాలి కథనం ప్రకారం... పరిచయాన్ని ఆసరాగా చేసుకుని తనపై అసభ్యంగా ప్రవర్తించడం, అప్పు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని ఖాళీ చెక్కును దుర్వినియోగం చేయడం, శారీరకంగా లొంగిపోవాలని పలుమార్లు వేధించడం, నగ్న వీడియో కాల్స్ చేయడం, మార్ఫింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తాను రూ.60 వేల అప్పు తీసుకున్నప్పటికీ, తన ఖాళీ చెక్కుపై రూ.8.50 లక్షలు నమోదు చేసి చెక్ బౌన్స్ కేసుతో బెదిరించి, ఆ పరిస్థితిని ఉపయోగించుకుని లైంగిక వేధింపులకు పాల్పడేందుకు ప్రయత్నించారని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తాను 25 072026న పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైందని, అయినప్పటికీ నిందితుడు రాజకీయ అండదండలు ఉన్నాయని చెబుతూ తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. తన ఖాళీ చెక్కును దుర్వినియోగం చేసిన సాయి అనే వ్యక్తిపై కూడా వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. తనతో పాటు గతంలో కూడా ఇతర మహిళలు ఇలాంటి



వేధింపులకు గురయ్యారని సమాచారం ఉందని, పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తే మరిన్ని బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తాను గత నెల 25న పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైందని బాధితురాలు తెలిపారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత కూడా నిందితుడు "నా వెనుక బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండదండలు ఉన్నాయి. ఢిల్లీ స్థాయిలో నాకు పలుకుబడి ఉంది. నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆమె ఆరోపించారు. అలాగే, తాను ఎంపీకి పీఏగా, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఉన్నానని చెబుతూ కేసును ప్రభావితం చేసేలా మాట్లాడుతున్నాడని కూడా ఆమె మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల నిజానిజాలను కూడా పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి, అవసరమైతే సంబంధిత అంశాలపై విచారణ జరపాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభను విజయవంతం చేయాలి:

**ఎల్‌హెచ్‌పీఎస్**

సుజాతనగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:



ఈ నెల 9న కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ (గిరిజన) దినోత్సవ సభను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. సుజాతనగర్ మండలం సీతంపేట బంజారాలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, తెలంగాణ 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చడం, దేశవ్యాప్తంగా బంజారాలను ఒకే ఎస్టీ జాబితాలో చేర్చడం, తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించడం, పోడు, లావాణి భూములకు పట్టాలు మంజూరు చేయడం తదితర డిమాండ్ల సాధన కోసం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ జానకిరామ్ నాయక్‌తో పాటు పలువురు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ల శిక్షణ

లక్ష్మీ దేవిపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



ఆనందఖని జెడ్పీహెచ్ఎస్ జిల్లా ట్రైనింగ్ సెంటర్‌లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) డి. వాసంతి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన ఇన్స్ట్రక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్నారుల్లో అభ్యాస సామర్థ్యాల పెంపునకు ప్రీప్రైమరీ విద్య అత్యంత కీలకమని అన్నారు. పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంచేలా కృత్యాధార (యాక్టివిటీ బేస్డ్) బోధన, నాణ్యమైన టీచింగ్‌లెర్నింగ్ మెటీరియల్ వినియోగం, సమర్థవంతమైన పాఠ్య ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్స్ట్రక్టర్లకు సూచించారు. అలాగే, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ ప్రవేశాలను గణనీయంగా పెంచేందుకు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి, చిన్నారులకు ఆనందదాయకమైన అభ్యాస వాతావరణాన్ని కల్పించాలని ఆమె సూచించారు.

# సంత్ సేవాలాల్ ఆలయానికి స్థలం కేటాయించాలి

**జిల్లా కలెక్టర్‌ను కలిసిన బంజారా సంఘాల జేఏసీ నాయకులు**

లక్ష్మీ దేవిపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ బంజారా సంఘాల జాయింట్



యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను ఐడీఓసీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, సంత్ సేవాలాల్ మహారాజ్ జ్ఞాపికను అందించారు. జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలంలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆలయ నిర్మాణం కోసం కేటాయించాలని ప్రతిపాదనలు పంపినా ఇప్పటివరకు స్థలం కేటాయింపు జరగలేదన్నారు. దీంతో బంజారా సమాజం పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ అంశంపై కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లక్ష్మీ దేవిపల్లి మండలం ఇల్లందు క్రాస్‌రోడ్ సర్కిల్‌లో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ధరావత్ కన్నీరామ్, మాళోత్ శివ, బానోతు రమేష్, గుగులోత్ బద్రు, మాలోత్ అశోక్ బాబు, బానోత్ రవి, సపావత్ బాలకృష్ణ, జె.బి. బాలు, భూక్యా బాబులాల్, భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం లో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జాతీయ సమితి పిలుపు మేరకు కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలన ను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి దేశ వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా చైతన్య ప్రచార యాత్ర గురువారం అశ్వాపురం మండల కేంద్రానికి చేరుకుంది. అనంతరం మొండికుంట ప్రధాన కూడలి మీదుగా ముందుకు సాగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మార్పు కోసం ప్రజలు సిద్ధం కావాలన్నారు. అలాగే సీతారామ ప్రాజెక్టు సాగు నీటిని ముందుగా అశ్వాపురం మండలానికి ఇవ్వాలని,ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాట రూపంలో ముందుకెళ్లేది సిపిఐ పార్టీనేనన్నారు. ఈ చైతన్య యాత్ర లో ప్రజా నాట్యమండలి కళారూపాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,జిల్లా కమిటీ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు వేల్పుల మల్లిఖార్జున్,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనం జయశంకర్ జయంతి వేడుకలు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06:**



తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ ప్రేరణగా నిలిచిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మద్రి సంధ్యమల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు,సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్రి సంధ్యమల్లారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ అనేది కేవలం ఒక భూభాగం కాదని,అది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని, తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం,అభివృద్ధి కోసం అంకితం చేసిన మహనీయుడని,వారు చూపిన సిద్ధాంతాలు, విలువలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మేధోబలం,దూరదృష్టి, అంకితభావం చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి తెలంగాణ బిడ్డ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి సంధ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం లో జీపీడీపీ గ్రామసభ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06:**



అశ్వాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) గ్రామసభ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా తాగునీరు, పారిశుధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పర్యావరణ పరిరక్షణ, విద్య,ఆరోగ్యం,మహిళా,బాలల సంక్షేమం తదితర అంశాలపై గ్రామ ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మాట్లాడుతూ,గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా జీపీడీపీ ప్రణాళికను రూపొందించి, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామస్థుడు గ్రామసభల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు,ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాశరావు,వార్డు సభ్యులు నూకల లింగయ్య,చింతల అనుపమ,చెట్టుపల్లి రమాదేవి,కుర్సం అనసూర్యం,జరుపుల కౌసల్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకూబ్, గ్రామస్థులు,మహిళా సంఘాల సభ్యులు,యువత,ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ సేవలు స్ఫూర్తిదాయకం

## ఎస్వో టూ జీ ఎం డి.వెంకటరామారావు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 06:**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని సింగరేణి మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం డి. వెంకటరామారావు అన్నారు. గురువారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవానికి జయశంకర్ ప్రతీకగా నిలిచారని, ఆరు దశాబ్దాల పాటు స్వరాష్ట్ర సాధన కోసం ఆయన చూపిన అంకితభావం, ఉద్యమానికి ఇచ్చిన దిశా నిర్దేశం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వి. మదన్ నాయక్, ఏజీఎంలు సిహెచ్. రాంబాబు, ఎస్. రమేష్, డీజీఎం జి. శివప్రసాద్, క్వాలిటీ హెడ్ నాగ రమేష్, పర్చేస్ హెడ్ సుదర్శన్ రెడ్డి, ఏఎస్వో కె. శ్రీనివాస్, అధికారులు పి. రమేష్, డి. శ్యామ్ ప్రసాద్, రామేశ్వర్ రావు, స్వప్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





**మణుగూరులో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 06: తెలంగాణ సిద్ధాంతకర్త, అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం మణుగూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు పీవీ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సొసైటీ ఛైర్మన్ కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ ముందే ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి, కేసీఆర్ గారిని ముందు పెట్టి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి తెలంగాణ సాధించేలా చేశారని కొనియాడారు. ఆయన బతికున్న రోజుల్లోనే ఖితెలంగాణ జాతిపితఖిగా నిలిచారని, అయితే తెలంగాణ సిద్ధించిన తర్వాత ఆ ఫలాలను చూసేందుకు ఆయన లేకపోవడం విచారకరమన్నారు.

అలాగే, పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సమాజాన్ని నిత్యం చైతన్యం చేయడం ద్వారానే జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించవచ్చని, ప్రతి గులాబీ సైనికుడు ఆ దిశగా సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీ కేఎస్ నాయకులు పాల్గొన్నారు.

**మణుగూరులో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 06: తెలంగాణ సిద్ధాంతకర్త, అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం మణుగూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు పీవీ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సొసైటీ ఛైర్మన్ కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ ముందే ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి, కేసీఆర్ గారిని ముందు పెట్టి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి తెలంగాణ సాధించేలా చేశారని కొనియాడారు. ఆయన బతికున్న రోజుల్లోనే ఖితెలంగాణ జాతిపితఖిగా నిలిచారని, అయితే తెలంగాణ సిద్ధించిన తర్వాత ఆ ఫలాలను చూసేందుకు ఆయన లేకపోవడం విచారకరమన్నారు.

అలాగే, పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సమాజాన్ని నిత్యం చైతన్యం చేయడం ద్వారానే జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించవచ్చని, ప్రతి గులాబీ సైనికుడు ఆ దిశగా సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీ కేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సొమ్మును తక్షణమే రికవరీ చేయాలి.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 06: నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అక్రమాలకు పాల్పడి సంఘంలో కొల్లగొట్టిన సొమ్మును తక్షణమే రికవరీ చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నెల్లిపాక సర్పంచ్,మాజీ సొసైటీ డైరెక్టర్ ముంద్రు వెంకట రామకృష్ణ అన్నారు. గురువారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 20212022 సంవత్సరంలో సంఘ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి సంఘంలోని రైతుల సొమ్మును తన ఇష్టం వచ్చినట్లు ఇష్టారాజ్యంగా, వాడుకున్నారని, అవకతవకలకు పాల్పడింది నిజమేనని, తాను ఆ సమయంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ డైరెక్టర్ గా ఉన్నానని,ఈ విషయంపై నేను ఆ రోజే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఆ ఒక్క సంవత్సరం జరిగిన ఆడిట్ లోనే సుమారు 20 లక్షల రూపాయలకు లెక్కలు చెప్పలేదని, తదుపరి నాలుగు సంవత్సరాలు, ఈరోజు వరకు కూడా అతనే సంఘ చైర్మన్ గా ఉన్నాడని, 2022 నుండి ఇప్పటివరకు ఉన్న సంఘ జమ ఖర్చులను రి ఆడిట్ చేయాలని ఇంకా చాలా విషయాలు తెలుస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రైతుల దనం కొల్లగొట్టిన వారికి సర్ చార్జ్ నోటీసులు జారీ చేసి రైతుల ధనాన్ని రికవరీ ప్రయత్నం చేస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే క్రమంలో ఇట్టి సంఘటనకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 13 మందిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

కులం పేరుతో దూషించారనే మనస్తాపంతో సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన కరీంనగర్‌లో చోటు చేసుకుంది. నారాయణపూర్ సర్పంచ్ భర్త మధు బుధవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గ్రామసభలో తన భర్తను కొందరు వ్యక్తులు కులం పేరుతో తీవ్రంగా దూషించారని సర్పంచ్ బాబా లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధి, ఇతర అంశాలపై చర్చించేందుకు నిర్వహించిన గ్రామసభలో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే తన భర్త మధును లక్ష్యంగా చేసుకుని కులం పేరుతో నిందిస్తూ అవమానించారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## షార్ట్ ఫిలిం దర్శకుడు చరణ్ కు ఘన సన్మానం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

సమాజంలో యువత చెడు మార్గంలో నడవకుండా సందేశాత్మక షార్ట్ ఫిలిమ్స్ రూపొందిస్తూ రచయితగా,దర్శకుడిగా,నటుడిగా సేవలందించడంతో పాటు ఎస్సీ కాలనీలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మోదుంపల్లి చరణ్‌ను గురువారం జూలపల్లి మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. జూలపల్లి తహసీల్దార్ దత్తు ప్రసాద్ శాలువా కప్పి చరణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తు ప్రసాద్ మాట్లాడుతూ,చరణ్‌లా యువత తమలోని కళా నైపుణ్యాలను వెలికితీసి సమాజానికి ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ మంచి మార్గాన్ని ఎంచుకుని సమాజంలో ఆదర్శప్రాయమైన జీవనం గడపాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతకుల అనిల్ ,మాట్లాడుతూ, జూలపల్లి గ్రామంలో చరణ్‌లా ప్రతిభ కలిగిన యువతను ప్రోత్సహించి వారి ప్రతిభను సమాజానికి పరిచయం చేసే బాధ్యతను తాను తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానుమండ్ల శ్రీనివాస్,కాచాపూర్ ఉపసర్పంచ్ దాడి మనోహర్,పెద్దాపూర్ ఉపసర్పంచ్ జేకే యాదవ్,అమరగాని సాయి గౌడ్,పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతిని సింగరేణి అధికారికంగా నిర్వహించాలి

**"గోదావరిఖని,ప్రభాత వార్త: ....**

..తెలంగాణ రాష్ట్ర సాధనకు సైద్ధాంతిక పునాదులు వేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసి, రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ప్రతి ఏడాది సింగరేణి యాజమాన్యం అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని కోరారు. ఇందుకు అవసరమైన వ్యయాన్ని సంస్థే భరించి ఉద్యోగులు, కార్మికుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.